# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 28, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు






## భువనేశ్వరి మాత అవతారంలో శ్రీ భద్రకాళి అమ్మవారు..

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి.

2లో



# ఇగ లోకల్ ఫైట్

### వరంగల్ జిల్లా స్థానిక ఎన్నికల రిజర్వేషన్ల కేటాయింపు

02

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త : జిల్లాలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది... శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా లోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది.



### కోర్టు తీర్పుతో ఆశావాహుల్లో కోటి ఆశలు..

2లో

# ఖరారు చేసిన రిజర్వేషన్లు అమలు అయ్యేనా.!

## ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు

చిట్యాల, ప్రభాతవార్త; స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ అధికారులు కేటాయించిన రిజర్వేషన్లు అమలు అయ్యేనా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకుండా ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎలా సాధ్యమవుతుందని, వాయిదా వేయవచ్చు కదా అని హైకోర్టు ప్రభుత్వాన్ని కోరడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే అసెంబ్లీ లోను, శాసనమండలిలోనూ బీసీ రిజర్వేషన్ పై తీర్మానం చేసిన విషయం తెలిసిందే,




### సర్వత్ర ఇదే చర్చ..

అక్టోబర్ 2న ఏం చేద్దాం..

పోలీసులు కనికరిస్తారా..?

రూల్ అమలు చేస్తారా..?

# చట్టానికే సవాల్ ముక్క.. చుక్క..

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల జీవన సంస్కృతి విధానంలో పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు తెలంగాణలో ఎన్నో వైవిధ్యమైన సంస్కృతి విధానాలు ఉంటాయి. అందులో రాష్ట్రంలోని 33జిల్లాల పరిధిలో సద్దుల బతుకమ్మ, ఆ మరునాడు (అర్రెం తెల్లవారు) వచ్చే దసరా పండుగ అంటే సబ్బండ వర్గాలలో ఇంటిల్లిపాది ఎక్కడెక్కడో ఉన్నవారు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు పోయినవారు ఆ రెండు రోజులు ఉమ్మడి కుటుంబాలు కలిసేందుకు అన్నతమ్ముళ్లు, అక్కచెల్లెళ్లు, కూతుళ్లు, అల్లులు, బావలు, తోబుట్టువులు, కుటుంబంలోని అందరూ సరదగా, సంతోషంగా ఒకచోట జరుపుకునే దసరా పండుగ. తెలంగాణ ప్రాంతంలో అల్లాటప్ప పండుగ కాదు సుమా..! ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో కోళ్లు, గొర్రెలు, మేకలు కోసుకుని, దసరా పర్వదినాన్ని అత్యధిక శాతం కులాల వారు పండుగను ధూంధాంగా జరుపుకుంటారు.

2లో

### యువతకు నాణ్యతను అందించే

# ఆధునిక సాంకేతిక కేంద్రాల ఏర్పాటు..

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.. కలెక్టర్ రాహుల్ శర్మ**





ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : యువతకు నాణ్యతను అందించేయువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో 43 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటీసీ కేంద్రాన్ని హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు.

2లో

### భువనేశ్వరి మాత అవతారంలో

# శ్రీ భద్రకాళి అమ్మవారు..



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీశరన్నవరాత్రులు ఆరవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం గరౌ 0400లకు నిత్యాహ్నికం నిర్వర్తించిన పిమ్మట అర్ధకులు అమ్మవారిని భువనేశ్వరీ మాతగా అలంకరించడానికి అంగీకార ప్రార్ధన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని భువనేశ్వరీమాత గా అలంకరించి పూజారాధనలు జరిపారు. రాత్రి శబ్దన్య తిథి లక్షణే అని శాస్త్రం కాబట్టి ఈ సారి నవరాత్రులు 10 రోజులు వచ్చాయి. అమ్మవారిని ఐదవ రోజు లలితా మహాత్రిపుర సుందరిగా అలంకరించారు. తరువాత ఆరవ రోజు భవానీ మాతగా అలంకరిస్తాము కానీ ఈ సారి 10 రోజులు నవరాత్రులు వచ్చాయి. కాబట్టి అమ్మవారి యొక్క మరియొక్క స్వరూపమైన భువనేశ్వరీ సకల భువనములకు అధిష్టాత్రి ఆ భువనేశ్వరీ కాబట్టి ఈ రోజు భువనేశ్వరిగా అమ్మవారిని అలంకరించి పూతారాధనలు జరుపడం జరిగినది. ఈ భువనేశ్వరీ మాత అనుగ్రహం వలన అమ్మవారిని ఈ భువనేశ్వరీ రూపంలో ఆరాధించడం వలన సకల భువనములను ఆరాధించిన పుణ్యం కలుగుతుంది, సకలైశ్వరాలు మనకు కలుగుతాయి. సర్వప్రపంచ నిర్మాత్రి ఆవిడ. కాబట్టి సమస్తమైన ప్రపంచలో ఈ భువనేశ్వరీ భక్తులకు ఎక్కడా ఏ లోటు లేకుండా చేస్తుంది. ఈ రోజు అమ్మవారికి గంధోత్సవం నిర్వహించారు. "గంధవతీ పృథివీ" అని పృథ్వీ తత్వం గంధానికి ఈ గంధోత్సవాన్ని అమ్మవారికి మనం జరుపడం వలన అమ్మవారి భక్తులకు భూములు, వ్యవసాయక భూములు, గృహాలు, సమస్తమైనభూ సంబంధమైన ఆస్తిపాస్తులు సమకూరుతాయి. భూసంబంధిత చికాకులు తొలగిపోతాయి. సాయంకాలం సాలభంజిక సేవ నిర్వహించారు. అమ్మవారు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకి 18 మెట్లపై ఒక్కొక్క శక్తి అమ్మవారిని ప్రశ్నిస్తూంటే వాటికి అమ్మవారు సమాధానం చెప్తూ ఒకొక్క మెట్టు అధిరోహిస్తూ సమస్త బ్రహ్మండాన్ని అధిరోహించింది. ఆ బ్రహ్మండాన్ని అధిరోహించిన ఆ జగన్మాతను దర్శించడం వల్ల సకలైశ్వర్య సంపత్తి, సకల రోగ నివృత్తి రాజద్వారమునందు, రాజ కార్యములందు విజయప్రాప్తి కలుగుతుందని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు.

### వరంగల్ జిల్లా స్థానిక ఎన్నికల

# రిజర్వేషన్ల కేటాయింపు



వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

జిల్లాలో పంచాయతీ ఎన్నికల సందడి మొదలైంది... శనివారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలోఅదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి రామిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి కల్పన, ఆర్డీఓ సత్యపాల్ రెడ్డిలు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, పంచాయతీ శాఖ అధికారులు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వహించారు.స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., జనరల్ రిజర్వేషన్లకు లాటరీ పద్ధతిన కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ.ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 11 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది.జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 11 స్థానాలకు గాను 2 ఎస్. టి., 2 ఎస్. సి., 5 బి. సి., 2 సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 5 స్థానాలు మహిళలకు కేటాయించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటాయింపు వివరాలను గజిట్‌లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

### చట్టానికే సవాల్‌గా మారిన...

# ముక్క.. చుక్క..

### అక్టోబర్2న ఏం చేద్దాం..

### సర్వత్ర ఇదే చర్చ.. పోలీసులు కనికరిస్తారా..?

### రూల్ అమలు చేస్తారా..?

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో : దేశంలో ఉన్న 29 రాష్ట్రాలలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల జీవన సంస్కృతి విధానంలో పండుగలు, పబ్బాలు, నోములు, వ్రతాలు తెలంగాణలో ఎన్నో వైవిధ్యమైన సంస్కృతి విధానాలు ఉంటాయి. అందులో రాష్ట్రంలోని 33జిల్లాల పరిధిలో సద్దుల బతుకమ్మ, ఆ మరునాడు (అర్రెం తెల్లవారు) వచ్చే దసరా పండుగ అంటే సబ్బండ వర్గాలలో ఇంటిల్లిపాది ఎక్కడెక్కడో ఉన్నవారు ఉపాధి కోసం సుదూర ప్రాంతాలకు పోయినవారు ఆ రెండు రోజులు ఉమ్మడి కుటుంబాలు కలిసేందుకు అన్నతమ్ముళ్లు, అక్కచెల్లెళ్లు, కూతుళ్లు, అల్లులు, బావలు, తోబుట్టువులు, కుటుంబంలోని అందరూ సరదగా, సంతోషంగా ఒకచోట జరుపుకునే దసరా పండుగ. తెలంగాణ ప్రాంతంలో అల్లాటప్ప పండుగ కాదు సుమా..! ఈ రోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లక్షల్లో కోళ్లు, గొర్రెలు, మేకలు కోసుకుని, దసరా పర్వదినాన్ని అత్యధిక శాతం కులాల వారు పండుగను ధూందాంగా జరుపుకుంటారు. దీనికి తోడు కల్లు, బీరు, బ్రాండి, విస్కీ, మద్యం తోడవడంతో దసరా పండుగ దశదిశలా దద్దరిల్లిపోతుంది. ఇక్కడ ఈ సారి అది జరగకుండా చట్టానికే సవాల్‌గా ఆక్టోబర్ 2వ తేదిన విజయదశమి (దసరా) శాస్త్రపరంగా పర్వదినం రావడం, దీనికి తోడుగా భారత జాతిపిత మహాత్మ గాంధీ జన్మదినం ఆక్టోబర్ 2వ తేది గురువారం కావడంతో.. ఇక్కడ చట్టానికి ముక్క, చుక్క సవాల్‌గా మారింది. భారత ప్రభుత్వం ఆక్టోబర్ 2వ తేదిని శాంతి, స్వచ్ఛత, చేయుతతో జీవ హింసలేని పర్వదినంగా చట్టంలో రూపొందించి, ఆక్టోబర్ 2వ తేది గాంధీ జయంతిని జాతీయ పండుగగా ప్రతియేట భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో పలుచోట్ల మన భారతీయులు మహాత్మ గాంధీ జయంతిని ఘనంగా జరుపుకుంటారు. ఇక్కడ ఆ రోజు మద్యం షాపులు, బార్లు, మటన్ షాపులు, చికెన్ సెంటర్‌లు, అన్ని ప్రభుత్వ ఆధేశానుసారంగా చట్టానికి లోబడి ప్రతియేడు మూసి ఉంచుతారు. ఈ యేడు దసరా పండుగ గాంధీ జయంతి ఏకకాలంలో కలిసిరావడంతో మందుబాబులు, మాంసాహారులు, అనేక కులాల వారు 2వ తేది గురువారం ఎలా జరుపుకోవాలన్న చర్చల్లో గత నాలుగు రోజులుగా కొట్టుమిట్టాడుతున్నారు. దసరా పండుగను ఒక్కరోజు ముందు బుధవారం జరుపుకుంటారా..? లేక మరో రోజు వెనుక శుక్రవారం జరుపుకుంటారా..? అన్న చర్చల్లో మందుబాబులు, మాంసహారులు మునిగితేలుతున్నారు. వారు మాత్రమే కాదు సుమా ! ప్రభుత్వ ఉన్నతాధికారులు సైతం ఈ రెండోవ తేది నాడు ఏం చేయాలన్న డైలమాలో ఊగిసాలాడుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆప్కారీ శాఖ నిబంధనల ప్రకారంగా బుధవారం సాయంత్రం బ్రాండి షాపులు మూసివేయాలి. గురువారం ఉదయం నుండి సాయంత్రం వరకు మాంసం అమ్మకాలు నిషేదం ఉండడంతో, చాటుగా, నేటుగా ఎక్కడ అమ్మకాలు జరపరాదు. నిబంధనలు అతిక్రమిస్తే.. చట్టప్రకారంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు కేసులు నమోదు చేస్తారని జనం తర్జన, భర్జనలో మునిగితేలుతున్నారు. మరోవైపు తెలంగాణ సంస్కృతిలో భాగమైన దసరా నాడు ముక్క, చుక్క లేనిదే.. ముద్ద దిగడం కష్టతరంగా మారిపోతుంది. ఇన్ని సందిగ్దంల మధ్య మరి ఈ సారి ఆప్కారీ శాఖ, పోలీస్ శాఖలు రాష్ట్ర ప్రజలను చూసి చూడనట్లు వదిలివేస్తారా..? లేదా చట్టంలోని నిబంధనలను అమలు చేస్తారా...? రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు ఆక్టోబర్ 2 గురువారం కోసం వేచిచూడాల్సిందేనని మాంసాహారులు, మద్యం ప్రియులు మల్లగుల్లాలు పడుతున్నారు.. చుద్దాం.. ఏం జరుగుతుందో..? మరి.




### యువతకు నాణ్యతను అందించే ఆధునిక సాంకేతిక కేంద్రాల ఏర్పాటు..

### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో :** యువతకు నాణ్యతను అందించేయువతకు నైపుణ్యంతో పాటు నాణ్యతను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆధునిక సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శనివారం జిల్లా కేంద్రంలో 43 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏటీసీ కేంద్రాన్ని హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. యువత ఉపాధి అవకాశాలు కల్పనకు ఆధునిక సాంకేతికత కూడిన పరిజ్ఞానం చాలా అవసరమని తెలిపారు. ఏటిసి కేంద్రాల ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులకు పరిశ్రమలతో పాటు ప్రయివేటు రంగాలలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా యువత నైపుణ్యాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఏటిసి కేంద్రానికి 43 కోట్లు మంజూరు చేయడం పట్ల రాష్ట్ర. ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ ఏటిసి కేంద్రంలో 6 ట్రేడుల్లో విద్యార్థులకు శిక్షణ ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించి తల్లిదండ్రులకు, మన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. తల్లిదండ్రులు కూలి పనులు చేస్తూ మిమ్మల్ని చదివిస్తున్నారని ప్రయోజకులై తల్లిదండ్రుల రుణం తీర్చుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ఏటీసీ కేంద్రాల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు ఇన్నోవేషన్ పారిశ్రామికవేత్తలుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఏటీసీ కేంద్రంలో ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరికరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో భూపాలపల్లి, కాటారంలో ఐటిసి కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ ఎటిసి కేంద్రాలను యువత సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీసీ ప్రిన్సిపాల్ జామ్లునాయక్, కార్మిక శాఖ సంయుక్త కమిషనర్ రాజేంద్రప్రసాద్, టిజిఐఐసి జోనల్ మేనేజర్ అజ్మీర స్వామి, ఉపాధి కల్పన అధికారి శ్యామల, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్ నాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, తహసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఖరారు చేసిన

## రిజర్వేషన్లు అమలు అయ్యేనా...!?..

### కోర్టు తీర్పుతో ఆశావాహుల్లో కోటి ఆశలు.

### "ఎన్నికలు వాయిదా పడే అవకాశాలు.

**చిట్యాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త;** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వ అధికారులు కేటాయించిన రిజర్వేషన్లు అమలు అయ్యేనా అనే సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉన్న 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకుండా ఉంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎలా సాధ్యమవుతుందని, వాయిదా వేయవచ్చు కదా అని హైకోర్టు ప్రభుత్వాన్ని కోరడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే అసెంబ్లీ లోను, శాసనమండలిలోనూ బీసీ రిజర్వేషన్ పై తీర్మానం చేసిన విషయం తెలిసిందే, అయితే రాష్ట్రపతి ఆమోదం అనంతరం కేంద్రానికి పంపాల్సి ఉండేది. అసెంబ్లీ, శాసనసభల్లో రిజర్వేషన్ల అమలు పై చేసిన తీర్మానాలతో ఎన్నికలు నిర్వహించవచ్చుని, ఎందుకు భిన్నంగా వ్యవహరించడంపై ప్రభుత్వ తీరును కోర్టు తప్పు బట్టినట్లు తెలుస్తుంది. అయితే ఎన్నికలను పది రోజులు వాయిదా వేయాలని, లేదంటే డిసెంబర్ లో ఎన్నికలు నిర్వహించవచ్చుని కోర్టు ప్రభుత్వాన్ని సూచించింది. కోర్టు పెట్టిన గడువులోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆదేశించిన కోర్టు, వాయిదా కోరడం చర్చ నీ అంశంగా మారింది. కోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు ముందడుగు వేసింది.ఈ క్రమంలో గవర్నర్ వద్ద ఉన్న 42 శాతం బీసీ బిల్లు ఆమోదం పొందకుండా ఎన్నికలకు వెళ్లడం సరైంది కాదని ప్రభుత్వాన్ని కోర్టు సూచించింది. ఈ నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ కోసం ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్లను శనివారం కేటాయించింది.42 శాతం బీసీ బిల్లు అమలు కానట్లయితే ప్రభుత్వం కేటాయించిన రిజర్వేషన్లు తిరిగి మారే అవకాశాలు మెండుగా ఉన్నాయి. కోర్టు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు తీర్పు వచ్చేనెల 8కి వాయిదా వేయడంతో 29న ప్రభుత్వం స్థానిక సంస్థలకు నోటిఫికేషన్ జారీ చేసే అవకాశాలు లేకుండా పోయాయి. కోర్టు తీర్పును అనుసరించి, ప్రభుత్వం ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం వచ్చింది. అయితే 42 శాతం బీసీ బిల్లు అమలు కాకపోతే తిరిగి రిజర్వేషన్లను ఖరారు చేసే అవకాశాలు ఉంటాయనీ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఎన్నికల నిర్వహణ, 42 శాతం బీసీ బిల్లు రిజర్వేషన్లు తారుమారయ్యే అవకాశాలు ఉండగా, ప్రభుత్వం ఎన్నికలను వాయిదా వేసే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియ అమలు కాకపోతే తమకు పోటీ చేసే అవకాశాలు ఉంటాయని ఆశావాహుల్లో ఆశలు పెరిగాయి.

## జడ్పిటిసి ఎంపిపిల రిజర్వేషన్ల ఖరారు

**దుగ్గొండి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

దుగ్గొండి మండలంలోని జడ్పిటిసి, ఎంపిపి, ఎంపిటిసి స్థానాలకు జిల్లా ఎన్నికల అధికారులు 2011 ఎస్సీ, ఎస్టీ జనాభ లెక్కల ప్రకారం 2024 బీసీ కుల గణన ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేసినట్లు అధికారులు వెల్లడించారు. జడ్పిటిసి జనరల్ ఎంపిపి జనరల్ స్థానాలకు కేటాయించారు. ఎంపిటిసిలకు గాను చాపలబండ ఎస్టీ మహిళా, తొగర్రాయి బీసీ జనరల్, నాచినపల్లి ఎస్సీ జనరల్, పోనకల్ జనరల్ మహిళా, లక్ష్మీపురం జనరల్ మహిళా, వెంకటాపురం జనరల్, దుగ్గొండి, బీసీ మహిళా ముద్దునూరు బీసీ జనరల్, మల్లంపల్లి బీసీ మహిళా, మహ్మదాపురం జనరల్, చలపర్తి బీసీ జనరల్, తిమ్మంపేట ఎస్సీ మహిళా స్థానాలకు ఎంపిక చేశారు.

**-సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్ ఖరారు... :** దుగ్గొండి మండలంలోని 2024 బీసీ కుల గణన ప్రకారం, ఎస్సీ, ఎస్టీలకు 2011 జనాభా లెక్కల ప్రకారం సర్పంచ్ రిజర్వేషన్లను ఖరారు చేశారు. రాజ్యతండా ఎస్సీ మహిళా, పీజీతండా ఎస్టీ జనరల్, రేబెల్ల ఎస్సీ మహిళా, ముద్దునూరు ఎస్సీ మహిళా, లక్ష్మపురం ఎస్సీ మహిళా, స్వామిరావుపల్లె ఎస్సీ జనరల్, అడవిరంగాపురం ఎస్సీ జనరల్, రేకంపల్లి ఎస్సీ జనరల్, వెంకటాపురం బీసీ మహిళా, చాపలబండ బీసీ జనరల్, చలపర్తి బీసీ జనరల్, మర్రిపల్లి బీసీ మహిళా, తిమ్మంపేట బీసీ మహిళా, దుగ్గొండి బీసీ జనరల్, నాచినపల్లి బీసీ జనరల్, మైసంపల్లి బీసీ జనరల్, కేశవపురం బీసీ మహిళా, చంద్రయ్యపల్లి బీసీ జనరల్, మల్లంపల్లి బీసీ మహిళా, మదిరె బీసీ మహిళా, బందపల్లి, బీసీ జనరల్, మందపల్లి బీసీ మహిళా, బిక్కాజిపల్లి జనరల్, గుడిమహేశ్వరం జనరల్ మహిళా, శివాజీనగర్ జనరల్ మహిళా, గుడ్డెల్గులపల్లి జనరల్, బొబ్బిరోనిపల్లి జనరల్, గొల్లపల్లి జనరల్ మహిళా, దేశాయిపల్లి జనరల్ మహిళా, మహ్మదాపురం జనరల్, పోనకల్ జనరల్, తొగర్రాయి జనరల్ మహిళా, గిర్నిబావి జనరల్, నారాయణతండా జనరల్ మహిళలను ఎంపిక చేశారు.

## కురిసిన భారీ వర్షాలకు పొంగిన చెరువులు, కుంటలు

**గార్ల, సెప్టెంబర్27, ప్రభాతవార్త:**



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని వివిధ గ్రామాల చెరువులు, కుంటలకు భారీగా వరదనీరు చేరడంతో పొంగిపోయాయి. రాంపురం సమీపంలో పాకాల ఏటి చెక్డ్యాం మీదుగా వరద నీటితో పొంగి ప్రవహించింది. దీంతో రాంపురం, మద్దివంచ పంచాయతీల పరిధిలో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచి పోయాయి. గార్ల నుండి డోర్నకల్ వెళ్లే మార్గంలో బంధం వాగుపై వరద నీరు ప్రవహించడంతో ప్రయాణికులకు కొద్ది సేపు అంతరాయం ఏర్పడింది. గోపాలపురం గ్రామంలో గంగమ్మ గుడి వద్ద, పినిరెడ్డిగూడెం సమీపంలో ఊరకుంట చెరువు అలుగు, కొండలమ్మ చెరువు అలుగు, పుల్లూరు చెరువు, అప్ప సముద్రం, గండి చెరువు, రానయకుంట, శనగ కుంటలతో పాటు చిన్నచిన్న కుంటలకు వరదనీరు చేరడంతో అలుగుపోశాయి.

## మండలప్రజా పరిషత్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**



మండల ప్రజాపరిషత్ బచ్చన్నపేట కార్యాలయంలో మండల ప్రజాపరిషత్ ఆధ్వర్యంలో బతుకమ్మ మండలస్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాలలో బచ్చన్నపేట మండలపరిధిలో గల తహసీల్దారు, ఎంపీడీవో, ఐకెపి, ఈజీఎస్, ఐసిడి ఐసిడిఎస్ కార్యాలయ మహిళలు బతుకమ్మలతో ఆటపాటలతో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు రామానుజాచారి, ఎంపీడీవో మమతబాయి, ఎంపీవో మల్లికార్జున్, ఏపీఎం రవి, ఏపీవో కృష్ణ, సూపరెంట్ శ్రీనాథ్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ పంకజ, జూనియర్ అసిస్టెంట్లు నితిన్ నర్మద, రెవెన్యూ ఆర్ఐలు వంశీ, మున్వర్, రెవెన్యూ జూనియర్ అసిస్టెంట్ యాకయ్య, ఐకెపి సీసీలు విజయలక్ష్మీ, నరసయ్య, యాదగిరి, సదానందం తదితరులు పాల్గొన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు బచ్చన్నపేట మొదటి బహుమతి, ఎంపిడివో కార్యక్రమం సిబ్బందికి బచ్చన్నపేట రెండో బహుమతి, ఐకెపి బండనాగారం మూడవ బహుమతి అందచేశారు.

## బచ్చన్నపేట సర్పంచ్‌ల రిజర్వేషన్లు

**బచ్చన్నపేట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

బచ్చన్నపేట మండలంలోని సర్పంచులు రెండవ సాధారణ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేశారు. బచ్చన్నపేట మండలంలోని రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో 2019లో ఇవ్వబడిన రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి జనాభా ప్రాతిపదికన 50శాతం మహిళా రిజర్వేషన్ల ప్రకారం లాటరీ ద్వారా నిర్ణయించారు. ఎస్సీ రిజర్వేషన్లు బచ్చన్నపేట (మహిళ), ఆలీంపూర్, బసిరెడ్డిపల్లి(మహిళ), ఇటుకలపల్లి (మహిళ), నాగిరెడ్డిపల్లి ఉన్నాయి. బీసీ రిజర్వేషన్లు బండ నాగారం, చిన్నరాంచెర్ల, దబ్బగుంటపల్లి (మహిళ), గోపాల్‌నగర్ (మహిళ), కేసిరెడ్డిపల్లి, కొడవటూరు(మహిళ), నక్కవాణిగుడెం, నారాయణపురం (మహిళ) ఉండగా, జనరల్ రిజర్వేషన్లు బోనకొల్లురు (మహిళ), గంగాపురం, కట్కూర్, కొన్నె(మహిళ), లక్ష్మీపూర్ (మహిళ), లింగంపల్లి (మహిళ), మన్‌సానపల్లి, సాల్వాపూర్, రామచంద్రాపురం, వివిఎస్ఆర్ నగర్ (మహిళ) వివిధ గ్రామంలో రిజర్వేషన్ వెలువడ్డాయి.

## ఎంపీటీసీ - సర్పంచ్‌ల రిజర్వేషన్స్

**రఘునాథపల్లి, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

జడ్పీటీసీ, ఎంపిపి స్థానాలకు, జనగామ ఆర్డీవో కార్యాలయంలో రఘునాథపల్లి మండలంలోని 15ఎంపీటీసీ స్థానాలకు 36గ్రామ పంచాయతీల సర్పంచ్ల రిజర్వేషన్లను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆర్డివో గోపిరాం తదితర అధికారులు శనివారం ఖరారు చేశారు. రమునాథపల్లి జడ్పీటీసీ బీసీ మహిళకు, ఎంపీపీ బీసీ జనరల్‌కు రిజర్వ్ చేయబడ్డాయి. మండలంలోని 15ఎంపీటీసీ స్థానాలకు గాను గబ్బెట, మంగలి బండతండ - జనరల్, మేకలగట్టు - జనరల్ మహిళ, కంచనపల్లి, నిడిగొండ, శ్రీమన్నారయణపురం-జనరల్, శివాజీనగర్, ఖిలాషాపూర్, భాంజీపేట-బీసీ మహిళ, కుర్చపల్లి, రఘునాథపల్లి -ఎస్సీ జనరల్, వెల్లి, గోవర్ధనగిరి -ఎస్సీ మహిళ, మండేలగూడెం -ఎస్టీ జనరల్, ఫతేషాపూర్ - ఎస్టీ మహిళకు రిజర్వ్ చేశారు. అలాగే మండలంలోని 36 గ్రామపంచాయతీల సర్పంచ్లకు గాను బాంజీపేట, మండేలగూడెం, పడమటిగూడెం, రామరాయనిబంగ్లా -జనరల్, గబ్బెట, మల్లంపల్లి, రామన్నగూడెం, శివాజీనగర్ - జనరల్ మహిళ, గోవర్ధనగిరి, కోడూరు. దాసన్నగూడెం, నిడిగొండ, శ్రీమన్నారయణపురం, వేపలగడ్డతండ, ఇబ్రహీంపూర్, కోమల్ల - బీసీ జనరల్, కుర్చపల్లి, పతేషాపూర్, కోడూరు. లక్ష్మీతండ, వెల్ది, కన్నాయిపల్లి, కుసుంబాయితండ - బీసీ మహిళ, అయ్యవారిగూడెం, జాఫరగూడెం, ఎల్లారెడ్డిగూడెం, కంచనపల్లి - ఎస్సీ జనరల్, ఆశ్వరావుపల్లి, మాదారం, ఖిలాషాపూర్. రఘునాదపల్లి -ఎస్సీ మహిళ, సోమయ్యకుంట తండా, మంగలిబండతండ, ఆంధ్రతండ - ఎస్టీ జనరల్, గిద్దబండతండ, పొట్టిగుబ్బడితండ - ఎస్టీ మహిళకు రిజర్వ్ చేశారు.




## లంబాడీల ఆత్మగౌరవ సభకి లంబాడ లైవ్ ఐక్యవేదిక సంపూర్ణ మద్దతు

**సెప్టెంబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

మహబూబాబాద్ లో ఈ నెల 28న జరగబోయే లంబాడీల ఆత్మ గౌరవ సభకి వరంగల్ ఉమ్మడి జిల్లా నుండి భారీ ఎత్తున అధిక సంఖ్యలో బంజారా నాయకులు కదలి రావాలని లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ ఆత్మగౌరవ సభ లో రాష్ట్రంలో లంబాడీలంతా ఐక్యత చాటాలని కొంతమంది స్వార్థపూరిత నాయకులు చేస్తున్న కుట్రాలను తిప్పి కొట్టి రాష్ట్రంలో గిరిజనుల మధ్య చిచ్చురేపడానికి ప్రయత్నం చేస్తున్న కుహన నాయకులకు తగిన బుద్ధి చెప్పే విధంగా లంబాడీలు ఈ దేశ మూలవాసులని తెలియజేస్తూ మన ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటంలో లంబాడీలు ఏకతాటిపై వచ్చి సభను విజయవంతం చేయాలని లంబాడా లైవ్ ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా రాజు నాయక్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకటేష్, హనుమకొండ జిల్లా కోఆర్డినేటర్ భూక్య మోహన్ నాయక్. యూత్ అధ్యక్షులు కరంతోట్ తిరుపతి నాయక్, రాజు నాయక్, బిల్డర్ బోద రాజేందర్, లకావత్ సుమన్ నాయక్, భూక్య మురళి నాయక్, గుగులోతు వెంకన్న నాయక్, శ్రీను నాయక్, కిషన్ నాయక్, హనుమంతు, బిక్షపతి, రాజు, లక్ష్మణ్, బాలాజీ, తిరుపతి. బాలు నాయక్, లాలూ నాయక్, మంజీ నాయక్, అనిల్ మొదలైన వారు పాల్గొని ఆత్మగౌర సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# మహిళా సాధికారిత దిశగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి**

**సంగెం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి తెలిపారు. నియోజకవర్గంలోని సంగెం, గీసుగొండ 15, 16, 17 డివిజన్లకు చెందిన శాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మికి అర్హులైన 124మంది లబ్ధిదారులకు ఒక కోటి 24లక్షల 14వేల 384 విలువైన చెక్కులను అందజేసి అదేవిదిగా ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద ఎంపికైన 36మంది లబ్ధిదారులకు 11లక్షల 52వేల 500 రూపాయల విలువైన చెక్కులను గీసుగొండ, సంగెం, మండల పరిధిలోని ఊకల్, కోనమాకుల గ్రామ క్రాస్‌రోడ్డులో రైతు వేదికలో ఏర్పాటు చేసిన సమావేశంలో లబ్ధిదారులకెఉ శనివారం చెక్కుల పంపిణి చేశారు. గీసుగొండ రిధిలోని 500 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి పంపిణి చేసిన సందర్భంగా ఉత్సాహంతో కేక్‌ను కట్ చేసి వివాహం అయిన ఆడపడుచులకు రేవూరి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి కేక్‌ను అందించి వారిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సాధికారత దశగా నిరంతరం కృషి చేస్తుందని మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృడ సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉన్నారని రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక పరిస్థితులు



ఎన్ని అడ్డంకులు ఎదురైనా సరే మహిళలను అన్ని రంగాల్లో వారిని తీర్చి దిద్దాలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన అన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న అసంపూర్తి మోసపూరిత మాటలు నమ్మి ఎవరు మోసపోకూడదని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని పూర్తిగా అమలు చేసి తీరుతుందని ఆయన నొక్కి చెప్పారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే, ఎంపీల కార్యాలయాల వద్ద సీఎంఆర్ఎఫ్ నిధుల చెక్కుల కోసం పడిగాపులు కాచే వారని నేడు వారికి ఎలాంటి ఇబ్బందులు పడకుండా లబ్ధిదారులకు నేరుగా అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉపాధి కల్పిస్తున్న అవకాశాలను ప్రభుత్వ పథకాలను స్వయం ఉపాధి అవకాశాలను వారు సద్వినియోగం చేసుకోవాలని, రాభోయే మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి బాధ్యత యుతంగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నామని తెలిపారు. కేసిఆర్ పది సంవత్సరాల పాలనలో తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి, రాష్ట్రాన్ని దివాలా తీయించి , పేదలకు అందాల్సి న కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ పథకాల్లో సైతం అన్యాయానికి పాల్పడినట్లు ఆయన విమర్శించారు. అనంతరం మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార చేపల విక్రయ వాహనాన్ని ప్రారంభించి ఆయన వాహనాన్ని స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో సంగెం మండల తహసీల్దార్ రాజ్‌కుమార్, గీసుగొండ తహసీల్దార్ రియాజోద్దిన్, సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, గీసుగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధికరా ప్రతినిధులు చాడ కొమురారెడ్డి, జనగాం రమేష్, మండల నాయకులు కందకట్ల నరహరి, మెట్టుపల్లి రమేష్, ఆయా మండలాల నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.




# కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి నిజాయితీ, నిస్వార్థతకు ప్రతీక అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ కుల సంఘాల నాయకులతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..1952లో తొలిసారి శాసనసభ్యుడిగా ఎన్నికై ఐదు సార్లు శాసనసభ్యునిగా, మంత్రిగా పని చేసిన బాపూజి తెలంగాణ కోసం ఢిల్లీలో ఆమరణ నిరాహార దీక్ష చేసిన మహనీయుడని అన్నారు. 1969లో మంత్రి పదవిని వదిలి ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఆయన రాజకీయ నిబద్ధతకు నిదర్శనమని వివరించారు. బాపూజి ఆశయాలు, సిద్ధాంతాలను అందరూ అనుసరించాలని సూచించారు. మహనీయుని సేవలు నేటి యువతకు తెలియాలనే సంకల్పంతో అధికారికంగా జయంతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు బాపూజిని ఆదర్శంగా తీసుకుని పట్టుదలతో ఉన్నత విద్యను అభ్యసించి సమాజ సేవకులుగా నిలవాలని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ, తెలంగాణ ఆత్మగౌరవ పోరాటంలో బాపూజి పాత్ర చారిత్రాత్మకమని కొనియాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం తన జీవితాన్ని అర్పించిన మహనీయుని ఆశయాలు తరతరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అంతకు ముందు మంజూరు నగర్‌లో స్వాతంత్ర్య సమరయోధుడు, రైతు నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహాన్ని భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శ ఘనంగా ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిర, అన్ని శాఖల అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిలో కొట్టుకుపోతున్న వ్యక్తులను కాపాడిన హన్మకొండ వాసులు

మహదేవపూర్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవ పూర్ మండలం కాళేశ్వరం పుష్కర ఘాట్ వద్ద గోదావరి నదిలో కొట్టుక పోతున్న వ్యక్తిని కాపాడారు. హన్మకొండకు చెందిన బొడ్డుపల్లి కుమార్ కాళేశ్వరం వచ్చి నదిలో స్నానం చేస్తున్న క్రమంలో నీటిలో కొట్టుక పోతుంటే అక్కడే స్నానం చేస్తున్న పోలు సతీష్, ఆకుల మొండి అనే ఇద్దరు ఈత ద్వారా లోపలోకి దికి బయటకు తీసుక వచ్చారు. కాపాడిన వీరిని వారి కుటుంబ సభ్యులు, యాత్రికులు అభినందనలు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా అదనపు ఎస్పీ నరేష్ కుమార్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ..కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ ఉద్యమంలో పోరాడిన మహనీయుడని, ఆయన ఆలోచనలు, త్యాగం, ప్రజాసేవకు అంకితభావం అందరికీ ఆదర్శం అని అన్నారు. యువత ఆయన జీవితం నుండి ప్రేరణ పొందాలని, సమాజానికి ఉపయోగపడే మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. ఆర్ ఐ రత్నం, ఆర్ఎస్ఐలు, డిపిఓ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకం

**మాజీ కోఆప్షన్ సభ్యులు జావీద్ ఖాన్**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ సామాజిక వర్గానికి 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ..ఈ నిర్ణయానికి బలమైన మద్దతు తెలిపిన ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకి.... హృదయపూర్వక అభినందనలు, కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు కాటారం మాజీ కోఆప్షన్ సభ్యులు జావీద్ ఖాన్ శనివారం ప్రకటనలో పేర్కొన్నారు...ఈ అద్భుతమైన నిర్ణయం, బీసీ వర్గాల హక్కులను సమర్థవంతంగా పరిరక్షి ంచడమే కాకుండా, సామాజిక న్యాయం, ప్రజాస్వామిక సమతుల్యం వైపు తెలంగాణను మరింత ముందుకు నడిపించనుందని తెలిపారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు అమూల్యం

**కాటారం డిఎస్పీ సూర్యనారాయణ**

కాటారం, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు అమూల్యమైనవని కాటారం డిఎస్పి సూర్యనారాయణ అన్నారు. శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారేపల్లి కూడలిలో గల కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బాపూజీ 110వ జయంతి ఉత్సవాలను కాటారం మండల పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎస్పి సూర్యనారాయణ, ప్రత్యేక ఆహ్వానితులుగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు గౌడ్, మహదేవపూర్ సింగిల్ విండో సొసైటీ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, ఓబిసి అధ్యక్షులు పోలు మొండయ్య, యూత్ నాయకులు కటకం అశోక్, విశిష్ట అతిథులుగా కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పంతకాని తిరుమలసమ్మయ్య, మాజీ జడ్పిటిసి ఆంగోతు సుగుణ, మాజీ ఎంపీటీసీ జాడీ మహేశ్వరిరమేష్, పిల్లమారి త్రివేణి, యూత్ నాయకులు చీమల రాజు తదితరులు పాల్గొన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పేదలకు, సఫాయి కార్మికులకు పులిహోర ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాటారం మండల పద్మశాలి సంఘం నాయకులు మాచర్ల రాజేందర్, కొండా వెంకటేశ్వర్లు, పులి అశోక్, గాదె రమేష్, దాసరి గట్టయ్య, పలనాటి బలరాం, వలస వెంకటేశ్వర్లు, అమృతం సంతోష్, మాచర్ల సత్యం, ఎలగం సత్యనారాయణ, కనుకుట్ల తులసి శ్రీనివాస్, పల్నాటి రాజయ్య, మోత్కూరు రవి, ఎలగం రాజేశం, గుడిమల్ల శ్రీనివాస్, బత్తుల శ్రీకాంత్, సంగెం శ్రీనివాస్, జల్లారం మల్లయ్య, దోమల రాజశేఖర్, సురేష్, బాబు, గాదె వినయ్ తదితరులు పాల్గొన్నారు.



## నేలమట్టమైన ఇండ్లు

**ప్రాణాలతో బయటపడ్డ పేద జీవులు**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త



గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆయా మండలాలు అతలాకుతలమయ్యాయి. కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కాటారం మండలంలోని అంకుషాపూర్ గ్రామానికి చెందిన సోదారి మల్లయ్య ఇల్లు కూలి నేలమట్టమయింది. అదేవిధంగా చిదినపల్లి గ్రామంలో మంతెన సరోజన తన కొడుకు రాధాకృష్ణ నిద్రిస్తుండగా అర్ధరాత్రి సమయంలో సుమారు ఒంటిగంట ప్రాంతంలో భారీ శబ్దం రావడంతో ప్రాణాలతో ఇంటి నుండి బయటకు పరుగులు తీశారు. దీంతో పరిగెత్తిన నిమిషాల వ్యవధిలో నిద్రిస్తున్న గుడిసె నీలమట్టమయింది. ఈ సంఘటనలో ఎవరికి కూడా ప్రాణాపాయం జరగలేదు. కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## వరదలో కొట్టుకుపోయిన యువకుడు..!

**ప్రాణాలతో సురక్షితంగా బయటపడ్డ రాజు**

కాటారం, సెప్టెంబర్ 26, ప్రభతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మహాముత్తారం మధ్యలో గల అంకుషాపూర్ వాగులో శనివారం సాయంత్రం ఓ యువకుడు వరదలో కొట్టుకుపోగా అతనికి రావడంతో సురక్షి తంగా బయటపడ్డారు. మహాముత్తారం మండలం ములుగుపల్లి గ్రామానికి చెందిన కోర్రెల రాజు ఆయన సొంత పనిపై ములుగుపల్లి గ్రామం నుంచి కాటారం వస్తుండగా మధ్యలో ద్విచక్ర వాహనంపై వాగు దాటుతుండగా వాగు ఉధృతికి ద్విచక్ర వాహనంతో పాటు ఆయన వాగులో కొట్టుకుపోయాడు. ద్విచక్ర వాహనాన్ని విడిచిపెట్టి రాజు ఈత కొట్టుకుంటూ బయటకు వచ్చాడు. అక్కడున్నవారు అతన్ని సురక్షి తంగా బయటకు తీసుకువచ్చారు. వాగులపై లో లెవల్ బ్రిడ్జిలు నిర్మించడంతో ప్రతి ఏడాది ఈ సమస్య ఎదురవుతుంది. గతంలో పోతులవాయి వాగు వద్ద లో లెవెల్ బ్రిడ్జి ఉండడంతో పోతులవాయి గ్రామానికి చెందిన యువకుడు వాగులో కొట్టుకుపోయి చనిపోయాడు. వాగులో కొట్టుకుపోయిన యువకుడు సురక్షి తంగా బయటపడడంతో వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

## జనరల్ మహిళకు ఖరారైన ఎంపిపి, జడ్పిటిసి స్థానాలు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. ప్రభుత్వం బీసీ, కులస్తులకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసే ప్రక్రియ చేపట్టిన నేపథ్యంలో కొత్తగా రిజర్వేషన్లు ఖరారయ్యాయి. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపిపి, జడ్పిటిసి స్థానాలు ఎస్టీ కేటగిరి క్రింద ఉండేవి, అలాంటివి ఈ సారి ఎంపిపి, జడ్పిటిసి స్థానాలు, జనరల్ మహిళా ఖాతాలోకి వెళ్లిపోయాయి.

**-ఎంపిటిసిల వారిగా రిజర్వేషన్లు....:**కాగా మండలంలో మొత్తం 11 ఎంపిటిసి స్థానాలు ఉండగా అందులో ఉప్పరపల్లి బీసీ మహిళా, కోనాపురం ఎస్టీ మహిళా, చెన్నారావుపేట బీసీ జనరల్, ఖాదర్‌పేట జనరల్ మహిళా, అమీనాబాద్ ఎస్టీ జనరల్ లింగగిరి ఎస్టీ మహిళా జల్లి బీసీ మహిళా, బోజర్వు బీసీ జనరల్, పాపయ్యపేట ఎస్టీ జనరల్, ఎల్లాయిగూడెం ఎస్సీ జనరల్‌గా ఉన్నాయి.

**-గ్రామాల వారిగా రిజర్వేషన్లు...:** కాగా గ్రామ సర్పంచ్‌ల స్థానాల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి. అక్కల్‌చెడ ఎస్టీ మహిళా, జోజిపేటనారాయణతండా, తిమ్మరాయినిపహాడ్ ఎస్టీ జనరల్, కోనాపురం, అమీనాబాద్, ఎస్సీ జనరల్, ఉప్పరపల్లి ఎస్సీ మహిళా, బోజర్వు, లింగగిరి, లింగాపురం, జల్లి, చెన్నారావుపేట బీసీ మహిళా, పాపయ్యపేట ఎల్లాయిగూడెం బీసీ జనరల్, ఖాదర్‌పేట గొల్లపల్లి జనరల్ మహిళా, బాపూనగర్, బోడమాణిక్యతండా జనరల్, అమృతండా, చెరువు కొమ్ము తండా, ధర్మతండా, గొల్లబామతండా ఎస్టీ జనరల్, జీడిగడ్డతండా ఎస్టీ మహిళా, కాల్‌నాయక్‌తండా ఎస్టీ జనరల్ కందిగడ్డతండా, పత్తినాయక్‌తండా, పుల్లబోడుతండా, శంకరంతండా, సూర్యపేటతండా, తోపనగడ్డతండా ఎస్టీ మహిళా రిజర్వేషన్లుగా ఖరారయ్యాయి.

## ఎంపిటిసి స్థానాల వారిగా ఓటర్ల వివరాలు ఇవే

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

మండలంలో ఎంపిటిసి స్థానాల వారిగా ఓటర్ల వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించారు. మొత్తం మండలంలో 30 గ్రామ పంచాయతీలు ఉండగా 11 మండల ప్రాదేశిక నియోజకవర్గాలను నిర్ణయించారు. ఇందులో భాగంగా అమీనాబాద్ ఎంపిటిసి స్థాం పరిధిలో అమీనాబాద్ గ్రామంలో 1329, పత్తినాయక్‌తండాలో 898 ఓటర్లు ఉన్నారు. అలాగే బోజర్వు ఎంపిటిసి పరిధిలో బోజర్వులో 845, పుల్లయ్యబోడుతండాలో 520 ఓటర్లు ఉన్నారు. అలాగే చెన్నారావుపేట ఎంపిటిసి పరిధిలో చెన్నారావుపేటలో 3166, జోజిపేట నారాయణతండలో 423 ఓటర్లు, జల్లి ఎంపిటిసి పరిధిలోని కందిగడ్డతండాలో 498, జల్లిలో 2058, బాపునగర్‌లో 467, శంకరంతండాలో 622మంది, అలాగే ఖాదర్‌పేట ఎంపిటిసి పరిధిలోని ఖాదర్‌పేటలో 929, గొల్లపల్లి 395, గొల్లబామతండా 380, తిమ్మరాయినిపహాడ్ 1509, సూర్యపేటతండాలో 551, కోనాపురం ఎంపిటిసి పరిధిలో అక్కల్‌చెడ 1182, కోనాపురంలో 1970, కాల్‌నాయక్‌తండాలో 707 మంది ఓటర్లు లింగగిరి ఎంపిటిసి పరిధిలో తోపనగడ్డతండ 462, లింగగిరి 1974, లింగాపురం ఎంపిటిసి పరిధిలో 1415 మంది ఓటర్లు ఉన్నారు. పాపయ్యపేట ఎంపిటిసి పరిధిలో అమృతండా 521, ధర్మతండా 646, పాపయ్యపేట 2213 మంది ఓటర్లు, ఉప్పరపల్లి ఎంపిటిసి పరిధిలో ఉప్పరపల్లి 2952, జీడిగడ్డతండా 389, అలాగే ఎల్లాయిగూడెం ఎంపిటిసి పరిధిలోని పదహారుచింతల్‌తండాలో 402, ఎల్లాయిగూడెం 1158, చెరువుకొమ్ముతండాలో 669, బోడమాణిక్యంతండాలో 613 మంది ఓటర్లు ఉన్నారు. అలాగే మొత్తం మండలంలో 15747, పురుషుల ఓట్లు 16124 మహిళల ఓటర్లు కలిపి 31872 ఓటర్లు అందుబాటులో ఉండగా వీరంతా ప్రస్తుతం జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## భారీ వర్షాలకు నేలమట్టమైన గృహాలు

**-ప్రభుత్వం ఆదుకోవాలని బాదితుల వేడుకోలు**

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



గత ఆరు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని గుండ్లపహాడ్ శివారు గాంధీనగర్ గ్రామంలో శనివారం రెండు గృహాలు, నేలమట్టమయ్యాయి. గ్రామానికి చెందిన ఆవుల రమేష్‌తోపాటు కల్లెపెల్లి పూలమ్మ అనే వ్యక్తుల ఇండ్లు గోడలు కూలి నేలమట్టం అయ్యాయి. ఈ సమయంలో బాదితులు ఇంట్లో లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని, గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. నేలమట్టమైన గృహాల బాధితులను ప్రభుత్వం తక్షణ సహాయం అందించడంతో పాటు ఎలాంటి ఆంక్షలు లేకుండా రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి బాదితులను ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

# జాతీయస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలు

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ రాబోయే ఆడిట్ దివాస్ 2025 ని పురస్కరించుకొని కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా(కాగ్)నాలుగవ జాతీయస్థాయి వ్యాసరచన, క్విజ్ పోటీలను ఆన్లైన్ పద్ధతిలో నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ కమీషనర్ ఆదేశానుసారం వరంగల్ జిల్లా కాలేజీయేట్ ఎడ్యుకేషన్ నోడల్ అధికారి, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లం నవీన్ ఒక ప్రకటనలో కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులు15 నుంచి 29 సంవత్సరాల (ఆగస్ట్ 1 నాటికి)మధ్య వయసు కలిగిన వారు దీనికి అర్హులు అని, వారు తప్పనిసరిగా మై భారత్ పోర్టల్ లో రిజిస్టర్ అయ్యి తమ పేరును నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వ్యాసరచన పోటీలు హిందీ, ఇంగ్లీష్ మాధ్యమాలలో ఉంటాయని ఎన్నికైన వారికి మొదటి బహుమతిగా 50, 000 రెండవ బహుమతిగా 40 వేలు మూడవ బహుమతిగా 30 వేల రూపాయలు



అందజేయబడుతుందని దీనికిగాను ఎంపిక చేయబడిన అంశం “సుపరిపాలన, జవాబుదారితనం, పారదర్శకత అందివ్వడంలో కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్ యొక్క పాత్ర(కాగ్)“అంశంపై 1500 పదాలకు మించకుండా వ్యాసాన్ని రాసి పంపవలసి ఉంటుందని, క్విజ్ పోటీల గాను ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా నమోదు చేసుకొని పాల్గొనాలని పేర్కొంటూ ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని, విద్యార్థులు ఉపయోగించుకోవాలని తెలియజేశారు.

## గురిజాల గ్రామ అభివృద్ధి కొరకై కిషన్ రెడ్డిని కలిసిన కక్కెర్ల రవీందర్ గౌడ్

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో దీర్ఘకాలికంగా పేరుక పోయిన సమస్యలను పరిష్కరించాలని, గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కక్కెర్ల రవీందర్ గౌడ్ శనివారం కేంద్ర సహాయ హోం శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సంపేట మండలంలోనే అతిపెద్ద గ్రామాలలో గురిజాల గ్రామం ఒకటని, గత ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ , ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ పార్టీ కూడా పట్టించుకోవడంలేదని ధ్వజమెత్తారు. గురిజాల గ్రామం నుండి నర్సంపేట పట్టణానికి వెళ్ళు అతి ముఖ్యమైన పెద్దం చెరువు లోలెవల్ వంతెనకు శంకుస్థాపన ప్రారంభించి ఐదు నెలలు గడుస్తున్న ఇప్పటికీ పనులు ప్రారంభించలేదని, ముందు స్థానిక ఎన్నికలు ఉన్నాయనే ఉద్దేశంతోనే తూతూ మంత్రంగా శంకుస్థాపన చేసి గాలికి ఒదిలేశారని ఆయన దుయ్యబట్టారు. గ్రామంలో మిగిలిపోయిన సీసీ రోడ్లను పూర్తి చేయక పోవడంతో వర్షాకాలంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నట్టు రవీందర్ గౌడ్ కిషన్ రెడ్డికి ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. వాటితో పాటు గ్రామంలో ఉన్న మిగతా సమస్యలను, గ్రామాభివృద్ధికి కేంద్ర నిధులతో పని చేయించాలని ఆయన కిషన్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పట్టణంలోని 10వ వార్డు పోచమ్మ తల్లి ఆలయంలో, పోచమ్మ తల్లి మహిళా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి, 6వ రోజు లలితా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తిశ్రద్ధలతో నిర్దిష్టమైన ప్రత్యేక పూజలు నిర్వహించారు, వార్డులోని మహిళలందరి ఆధ్వర్యంలో ఈ పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి ఈ మహోత్సవాల్లో వార్డులోని దేవండ్ల మోనిక,కొలువుల,పద్మ, హన్మకొండ కళ్యాణి,ఆరేపల్లి వైడూర్యం,బోళ్ల సుమలత, చెన్నారపు నీరజ,తవటం వెన్నెల,ఆరెపెల్లి అంజలి, కోళ్ల పద్మ, గద్దె కోటేశ్వరి, హన్మకొండ మరియా, లక్క మోనిక, మామిడాల అనూష,మిడిదొడ్డి రాధా, గోడిశాల లత, రాళ్ల బండి త్రివేణి, రాళ్లబండి సరోజ,దేవండ్ల అంజమ్మ, వంగాల కరుణ, కోరే సునీత, ఆవుల విజయ,లక్క శ్రీలత, రణం రజిత,గ్రీష్మ, ఆవుల రమాదేవి,ఎడ్ల సుమిత్ర, కందిమల్ల గౌతమి, కళ్ళపల్లి జయ, బానోత్ కమలమ్మ, ఆకులపల్లి రజిత, అన్నబోయిన సంధ్య, కప్ప సుమలత, దేగల ప్రియాంక,పిట్ల రమణమ్మ, ప్రతి ఒక్కరూ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీలలిత పరమేశ్వరి ఆకారంలో అమ్మవారి దర్శనం

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు మండలంలోని నల్లబెల్లి నారక్కపేట రేలకుంట బోల్లోనిపల్లి గ్రామాలలో దుర్గామాత శ్రీలలిత పరమేశ్వరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. మండల కేంద్రంలోని వాగ్దేవి యువజన కళాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పురోహితులు ఆచార్య కడవెండి గణేష్‌శర్మ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయడంతో పాటు దూప దీప నైవేద్యాలను సమర్పించి ప్రాసద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో నవరాత్రుల నిర్వాహణ కమిటి, సభ్యులు, విగ్రహ దాతలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఆవరణంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు కరువు

**-చెత్తను తొలగించి నిరసన తెలిపిన దళిత సంఘాల నాయకులు**

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అనునిత్యం జనంతో కిటకిటలాడే తహసీల్దార్ కార్యాలయం ఆవరణ చెత్తాచెదారంతో నిండిపోయి పట్టించుకునే నాథుడు కరువయ్యాడని దళిత సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్‌లు కార్యాలయం ఆవరణంలో ఉన్నటువంటి చెత్తను తొలగించి తమ నిరసను తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తహసీల్దార్ కార్యాలయంలో స్వచ్చత నియమాలు, పాటించకపోతే సామాన్య ప్రజలు ఏవిధంగా పాటిసారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్వచ్ఛతపై అవగాహన కల్పించాల్సిన అధికారులే స్వచ్చత పాటించకపోయినట్లయితే ఇక పారిశుద్ధ్య కార్యక్రమాలు ఏవిధంగా జరుగుతాయని వారు సూటి ప్రశ్న వేశారు. ఇలాంటి నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై జిల్లా కలెక్టర్ స్పందించి శాఖపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



# కలెక్టరేట్ లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురాలు

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,





జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, తదితరులతో పాటు యావత్ జిల్లా యంత్రాంగం భాగస్వాములైన ఈ బతుకమ్మ సంబరాల వేడుకతో కలెక్టరేట్ ప్రాంగణం సరికొత్త శోభతో ఉట్టిపడింది.కలెక్టరేట్ ఆవరణంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటాయి. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా స్థాయిలో నిర్వహించిన ఈ వేడుకకు అట్టహాసపు ఏర్పాట్లు చేశారు.రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి,గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ప్రకృతిని ఆరాధించే ఈ వేడుక ఔన్నత్యం ఆవిష్కృతం అయ్యేలా, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది అనే తేడా లేకుండా మహిళా ఉద్యోగులు, టి జి ఓ, టి ఎన్ జి ఓ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ వేడుకకు వన్నెలద్దారు.ఏకధాటిగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఎంతో ఉత్సాహంగా ఆడిపాడారు.కలెక్టర్ గౌరీమాతకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను ఇనుమడింపజేశాయి. సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 7.00 గంటల వరకు కూడా ఏమాత్రం అలసట చెందకుండా మహిళలు ఎంతో హుషారుగా బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు. దేదీప్యమానమైన విద్యుత్ దీపాల వెలుగులలో, అందంగా అలంకరించుకుని నూతన దుస్తుల్లో బతుకమ్మలతో తరలి వచ్చిన అతివలతో కలెక్టరేట్ ప్రాంగణం అంతా సరికొత్త శోభను సంతరించుకుని అందమైన దృశ్యాన్ని ఆవిష్కరింపజేసింది. దాండియా, కోలాటాలు, బతుకమ్మ ఆటపాటలతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపించింది. ఈ వేడుకలకు విచ్చేసి విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులకు, మహిళలకు జిల్లా యంత్రాంగం తరపున కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ వేడుకలలో అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డులో జారీ... సంక్షేమ పథకాలకు దారి..

మంత్రి సీతక్క.

పేదలకు రేషన్ కార్డు ఎంతో కీలకం.

విడతల వారీగా సంక్షేమ ఫలాల అందజేత.

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు.

రేషన్ కార్డు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుంది.

అంగన్వాడి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారానికి కృషి.

బతుకమ్మ అంటేనే మహిళల పండుగ.

వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థిక అభివృద్ధి.







**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,**రాష్ట్రంలోని అంగన్వాడి, ఆశా వర్కర్ల సమస్యలను విడతలవారీగా పరిష్కరించడానికి కృషి చేస్తానని, బతుకమ్మ పండుగ మహిళలకు ఎంతో గొప్పదని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం జిల్లా కేంద్రం లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి టీచర్లకు, ఆయాలకు అదనపు కలెక్టర్ సి.హెచ్.మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో కలిసి మంత్రి ఏకరూప దుస్తులను (యూనిఫామ్) పంపిణీ చేశారు.అంతకు ముందు గిరిజన భవన్ లో ములుగు, మల్లంపల్లి మండలాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భాల్లో మంత్రి మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాలలను మూసివేసే అవకాశం ఉందని ప్రచారంలో నిజం లేదని, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్రంలో అదనంగా పాఠశాలలను ఏర్పాటు చేయడానికి కృషి చేస్తున్నారని వివరించారు. నూతన పాఠశాలలను ఏర్పాటు చేయడమే కాకుండా కారుణ్య నియామకాలు చేపట్టడానికి సంబంధిత శాఖ అధికారులు ఇప్పటికే కసరత్తు ప్రారంభించారని, అంగన్వాడి సెంటర్ లో పనిచేస్తున్న సిబ్బంది బాధ్యతాయుతంగా విధులను నిర్వహిస్తూ పిల్లలకు మంచి పౌష్టికాహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడి సిబ్బంది తమ స్వంత పిల్లలు లాగానే చూసుకోవాలని, ఏకరూప దుస్తులు అందని సిబ్బందికి త్వరలో అందజేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళా సంఘాల సభ్యులు విజయవంతంగా పలు వ్యాపారాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదుగు తున్నారని అన్నారు. సోలార్ ప్లాంట్లు, ఆటోలు, వాహనాలు, బస్సుల కొనుగోలు కోసం బడ్డీలేని రుణాలను అందజేస్తు న్నామని, వీటిని మహిళలు సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా ఎదుగు తున్నారని తెలిపారు. ప్రతి మహిళా సంఘంలో చేరి ప్రభుత్వం అందించే ప్రయోజనాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళా సంఘం అంటే భరోసా అని, తోటి సభ్యులు కష్టసుఖాల్లో తోడుంటారని తెలిపారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు పది మందికి ఉపాధినిచ్చే స్థాయికి ఎదిగాయని అన్నారు. ములుగు నియోజకవర్గంలో రేషన్ ఇప్పటికే అర్హులను గుర్తించి పదివేల కు పైగా రేషన్ కార్డులను పంపిణీ చేశామని, నూతన కార్డులను పంపిణీ చేయడమే కాకుండా వారికి సన్న బియ్యం అందిస్తున్నామని, రాష్ట్రంలోని పేదలందరికీ 200 యూనిట్ల ఉచిత కరెంటు అందజేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను చూసి ప్రభుత్వానికి అండగా నిలవాలని సీతక్క కోరారు. అనంతరం డిఎల్ఆర్ గార్డెన్ లో మహిళలు, గెజిటెడ్ సంఘం ఏర్పాటు చేసిన బతుకమ్మ లతో మహిళల తో కలసి మంత్రి బతుకమ్మ ఆడినారు.ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూఓ తుల రవి, డిసిఎస్ఓ షాఫైజల్ హుస్సేనీ, ప్రజా ప్రతినిధులు, సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, రేషన్ కార్డు లబ్దిదారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# ములుగు వార్త

## వార్త ఎఫెక్ట్

### ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి యూరియా హర్షం వ్యక్తం చేసిన గ్రామ రైతులు

### అధికారులకు, వార్త పత్రికకు రైతుల కృతజ్ఞతలు



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):**"మాకు యూరియా ఇప్పించండి సారూ.." అనే వార్త కథనానికి అధి కారులు స్పందించారు. యూరియా దొరకక ఇబ్బందులు పడుతున్న రైతుల గోసను ఇటీవలే "వార్త" పత్రిక కథనం రూపంలో చూపిం చగా.. మండల వ్యవ సాయ అధికారి శైలజ సాను కూలంగా స్పందించి రైతులకు యూరియా బస్తాలను తమ గ్రామానికి పంపిస్తానని హామీ ఇచ్చింది. హామీ ప్రకారం శనివారం రోజున ఇంచెంచెర్వుపల్లి గ్రామానికి 222 యూరియా బస్తాలను లారీ ద్వారా దిగుమతి చేసి ఆ గ్రామ రైతులకు అందించారు. దింతో గ్రామ రైతులు హర్షం వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించి యూరియా బస్తాలను అందించిన మండల వ్యవసాయ అధికారి శైలజ, నర్సాపూర్ పిఏసీఎస్ చైర్మన్ మాదుగుల రమేష్ లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఇంచెంచెర్వుపల్లి గ్రామ రైతుల యూరియా గోస, ఆవేదనను వార్త రూపంలో "వార్త" పత్రికలో ప్రచురించి చూపించినందుకు "వార్త" పత్రికకు గ్రామ రైతులు



కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తమ గ్రామానికి యూరియా బస్తాలు రావడానికి సహకరించిన విలేజ్ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, పాల్గొన్నారు.

## రైతుసాగు,

## కార్మిక చట్టాలపై అవగాహన

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండలంలోని నర్సాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో శనివారం ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్ లో భాగంగా న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి రైతు భూములు కొనుగోలు చేసే ముందు ఆ భూమిపై ఏమైన కేసులు, అప్పులు, తనఖాలు ఉన్నాయా లేదా చూసుకొని కొనుగోలు చేయాలని సూచించారు. రైతు సాగు చట్టాలు, కార్మిక చట్టాలు, కౌలుదారు చట్టాల గురించి, అలాగే ఉచిత న్యాయం ఎలా పొందాలో రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామిదాస్, రైతులు మరియు కార్మికులు పాల్గొన్నారు.



# ఏటీసీ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

ప్రభాతవార్త వాజేడు

ములుగు జిల్లా వాజేడు ప్రభుత్వ ఐటిఐ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ని శనివారం భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఎటునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి చిత్రా మిశ్రా తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఏటీసీ సెంటర్ ను వినియోగించుకొని స్కిల్ డెవలప్మెంట్ చేసుకోవాలని చాలామందికి సర్టిఫికెట్స్ చేతిలో ఉన్న పని రాదని ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ ను ప్రోత్సహించాలని రాష్ట్రంలో కొన్ని ఐటిఐ లను ఎంచుకొని ఏటీసీ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఐటిఐ తో పాటు ఏటిసి ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీ తో విద్యను నేర్చుకోవచ్చని ఈ సెంటర్ విద్యార్థుల వినియోగించుకొని మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం మండలానికి ఎస్టీ జాబితాలో మంజూరైన 26 ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇల్లను మంజూరు చేయడంలో ముందంజలో ఉందని తన నియోజకవర్గంలో



ప్రతి ఒక్క పేదవారికి ఇల్లు మంజూరు చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపాల్ శేఖర్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో విజయ, ఎంపీ ఓ శ్రీకాంత్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ముత్యం రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతులూరి విశ్వనాథ ప్రసాద్ రాజు, కాకర్లపూడి విక్రాంత్, యగ్గడి అంజయ్య, వత్సవాయి జగన్నాథరాజు, చిడెం మోహన్ రావు, సయ్యద్ హుస్సేన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎలక్షన్లలో ఎస్సీలకు వార్డు నెంబర్ రిజర్వేషన్ కల్పించాలి.

ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఇరుగు పైడి మాదిగ




**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఎస్సీలకు వార్డ్ నెంబర్లు రిజర్వేషన్ కల్పించాలని, ఎమ్మెస్పీ జాతీయ నాయకులు ఇరుగుపైడు మాదిగ అన్నారు. మండలంలో గ్రామ పంచాయతీల రిజర్వేషన్ శనివారం ప్రక్రియ జరిగినది. మండలంలో 18 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అన్ని గ్రామ పంచాయతీలలో ఎస్సీలకు రిజర్వేషన్ ప్రకారం గ్రామపంచాయతీలలో ఎస్సీలకు వార్డ్ నెంబర్లుగా అవకాశం కల్పించలేదని, ఎస్సీలు ఉన్న వార్డులలో కూడా జనరల్ వార్డ్ నెంబర్లుగా కేటాయించడంతో, ఎస్సీలు పోటీ చేసే అవకాశాన్ని కోల్పోయారని పగిడి అన్నారు. భారత రాజ్యాంగ బద్ధంగా మండలంలో ఇంతకుముందు ఉన్నటువంటి ఎస్సీ రిజర్వేషన్లను వార్డు నెంబర్లను తక్షణమే కేటాయించాలని గోవిందరావుపేట మండలం ఎలక్షన్ ఆఫీసర్ స్థానిక ఎంపీడీవో కి దళిత సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జాతీయ నాయకులు ఇరుగుపైడి మాదిగ, ములుగు జిల్లా ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దాసరి సుధాకర్ ఎంఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు మడిపల్లి శ్యాం బాబు మాదిగ బి ఎస్ పి పార్టీ ములుగు జిల్లా ఇన్చార్జి పసుల ముఖేష్ మాదిగ బి.ఎస్.పి. జిల్లా నాయకులు కోగిల అజయ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు..

## మిర్చి పంటలను పరిశీలించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు

ప్రభాతవార్త వాజేడు

ములుగు జిల్లా వాజేడు మండలంలోని గోదావరి ముంపుకు గురైన మిర్చి పంటలను శనివారం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పరిశీలించారు. మండల వ్యాప్తంగా గోదావరి ముంపుకు గురై దెబ్బతిన్న మిర్చి మొక్కలను పరిశీలించిన ఆయన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. నష్టపోయిన రైతులకు భరోసానిస్తూ తక్షణమే మంత్రుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతులూరి ప్రసాద్ రాజు, కాకర్లపూడి విక్రాంత్,



ఎగ్గడి అంజయ్య, జగన్నాధరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ పూనెం రాంబాబు, పోలూరు వేణుగోపాల్, కాళీ కృష్ణ, తల్లడి ఆదినారాయణ, ఖాజావలి, దాట్ల వాసు, తదితరులు పాల్గొన్నారు




## జెడ్.పి.టి.సి.,ఎంపిపి స్థానాల రిజర్వేషన్ల కేటాయింపు.

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కొనసాగిన ప్రక్రియ.



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్పిటిసి,ఎంపిపి స్థానాలకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ రిజర్వేషన్ లు ఖరారు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఛాంబర్ లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, జిల్లా పరిషత్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి అదనపు జిల్లా ఎన్నికల అధికారి ఎం.సంపత్ రావు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు,పంచాయతీ శాఖ అధికారులు,స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు రిజర్వేషన్ల కేటాయింపు ప్రక్రియ నిర్వ హించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా జిల్లాలోని జెడ్.పి.టి.సి., ఎం పి.పి. స్థానాల కొరకు ఎస్. సి., ఎస్. టి., బి. సి., అన్ రిజర్వడ్ కేటాయింపు జరిగింది. 2011 జనాభా లెక్కల ప్రకారం ఎస్. సి., ఎస్. టి. రిజర్వేషన్లు, సాంఘిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల గణన (ఎస్.ఈ.ఈ. ఈ.పి.సి.) ప్రకారం బి. సి. రిజర్వేషన్ చేపట్టడం జరిగింది. జిల్లాలో మొత్తం 10 జెడ్.పి.టి.సి. స్థానాలకు గాను, జెడ్.పి.టి.సి. కొరకు 03 ఎస్. టి., 02 ఎస్. సి., 04 బి. సి., 01 సాధా రణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 05 స్థానాలు మహిళ లకు లాటరీ పద్ధతిన కేటాయించడం జరిగింది. జిల్లాలో ఎం. పి. పి.మొత్తం 09 స్థానాలకు గాను 04 ఎస్. టి., 01 ఎస్. సి., 03 బి. సి., 01సాధారణ స్థానాలు కేటాయించడం జరిగిందని, వీటిలో 03 స్థానాలు మహిళ లకు కేటా యించడం జరిగింది. సంబంధిత రిజర్వేషన్ స్థానాల కేటా యింపు వివరాలను గెజిట్ లో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గార్డెన్ కాదు..పిచ్చిమొక్కల వనం

### రామప్ప గార్డెన్ లో పిచ్చి మొక్కలు ఎక్కడపడితే అక్కడ దర్శనమిస్తున్న ప్లాస్టిక్ బాటిళ్లు, పట్టించుకోని సంబంధిత అధికారులు

### అధికారుల నిరక్ష ్యంపై భక్తుల మండిపాటు

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** రామప్ప దేవాలయం భక్తులను మంత్రముగ్ధం చేసే శిల్పకళా సంపద.. ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం అందం, శిల్పకళా సంపదతో భక్తులను మంత్రముగ్ధం చేస్తుంది. వంశీయ శిల్పాల, విగ్రహాల ప్రత్యేకతను చూసి స్థానికులు, పర్యాటకులు పరవశిస్తుంటారు. దేశ విదేశాల నుంచి పర్యాటకులు రామప్ప దేవాలయాన్ని దర్శించుకోవడానికి తరచూ వస్తుంటారు. యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయ చరిత్ర, శిల్పకళా, గొప్పతనం అందరికి తెలుసు.. అయితే, భక్తుల సౌకర్యం కోసం ఉన్న ప్రాంగణం మరియు గార్డెన్ పరిస్థితి పరిరక్షణ లోపంతో నిరక్ష ్యంగా మారిపోవడం బాధాకరం. ప్రభుత్వాలు నిధులు కేటాయించినప్పటికీ, గార్డెన్ పిచ్చిమొక్కలతో నిండిపోవడం వల్ల భక్తులు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. పిచ్చి మొక్కలతో దుర్భరంగా గార్డెన్ప్రపంచ వారసత్వ కట్టడంగా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంగణంలోని గార్డెన్ పరిస్థితి రోజురోజుకీ దారుణంగా మారుతోంది. పచ్చని వనం కావాల్సిన గార్డెన్ ఇప్పుడు పిచ్చిమొక్కలతో, చెత్తకుప్పలతో కిక్కిరిసిపోతోందని భక్తులు మండిపడుతున్నారు. గత ఆరు నెలలుగా గార్డెన్పై ఎవరూ పట్టించుకోకపోవడంతో గడ్డి పొదలు ఎత్తుగా పెరిగి విషసర్పాలు తిరుగుతున్నాయనే భయం భక్తుల్లో నెలకొంది. దర్శనానంతరం విశ్రాంతి తీసుకోవడానికి గార్డెన్లో కూర్చోవాలన్న ఆలోచనకే భక్తులు జంకిపోతున్నారు. బురద, చెత్త, పిచ్చిమొక్కలు గార్డెన్ అందాన్ని చెడగొట్టాయని వారు వాపోయారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించినప్పటికీ వాటిని సక్రమంగా వినియోగించకపోవడం, అధికారులు



నిరక్ష ్యంగా వ్యవహరించడం వల్ల రామప్ప గార్డెన్ దుర్గంధంగా, ఆకర్షణ కోల్పోయేలా తయారైందని భక్తులు ఆరోపించారు. రామప్ప దేవాలయానికి దేశ విదేశాల నుంచి వేలాది మంది పర్యాటకులు వస్తున్నారు. కానీ గార్డెన్ పరిస్థితి చూస్తే సిగ్గుపడాల్సిన పరిస్థితి అని భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గార్డెన్ లో దర్శనమిస్తున్న ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లుప్రపంచ ప్రఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయ ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడే ప్లాస్టిక్ బాటిల్స్, కవర్లు, చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయని పర్యాటకులు, పాలంపేట గ్రామస్తులు విమర్శించారు. గార్డెన్ లో ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు బురదలో పేరుకుపోతున్నాయి. పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకునే ఆలయ అధికారులు నిరక్ష ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రతి రోజు వివిధ దేశాల నుంచి రామప్ప అందాలను చూడడానికి పర్యాటకులు వస్తూ ఉంటారు. అలాంటి ప్రఖ్యాత గాంచిన రామప్ప ప్రాంగణంలో ఇలా పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ బాటిళ్లు, చెత్తకుప్పలు దర్శనమిస్తే పర్యాటకుల సంఖ్య రోజు రోజుకి పడిపోయే అవకాశాలు ఉండవచ్చు. ప్రధాని మోడీ నాయకత్వంలో రామప్ప దేవాలయానికి ప్రసాద్ స్కీం కింద కోట్ల నిధులు సమకూర్చారు. కొద్దిపాటి నిధులతో గార్డెన్ ను సుందరంగా తీర్చిదిద్దవచ్చని, ఇల్లు, బడి, గుడి అందంగా ఉంటేనే ఆహ్లాదం, ఆనందం, విజ్ఞానం, వస్తుందని పర్యాటకులు అభిప్రాయపడ్డారు. సంబంధిత అధికారులు ఆలయ ప్రాంగణం, గార్డెన్ పరిశుభ్రంగా ఉండేలా చూసుకొని రామప్ప దేవాలయంను అభివృద్ధిపరిచి విద్యార్థులకు పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఆనందాన్ని పంచాలని పలువురు అన్నారు.

### గార్డెన్ లో ఎక్కడపడితే అక్కడే ప్లాస్టిక్ బాటిళ్లు

**అన్నపూర్ణ, భక్తురాలు, హన్మకొండ**



పిల్లలకు దసరా సెలవులు వస్తే రామప్ప దేవాలయం దర్శించుకోవడానికి వచ్చాం. దేవాలయం శిల్పకళ చాలా అద్భుతంగా ఉంది. మళ్లీ వచ్చి చూడాలనిపించేంత అద్భుతంగా ఉంది. కానీ దేవాలయం ముందు గార్డెన్ లో సేద తీరడానికి భయంగా అనిపించింది. గార్డెన్ లో పిచ్చిమొక్కలు, ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ బాటిళ్లు ఉండటంతో గార్డెన్ లో కాసేపు కూడా ఉండలేకపోయాం. పరిశుభ్రత అనేది ఎక్కడ కనిపించలేదు. దీని వల్ల పర్యాటకులు రామప్పను దర్శించుకోవడానికి ఆసక్తి చూపలేరు.

### పరిశుభ్రత లేక పర్యాటకులకు ఇబ్బందులు

**అశోక్, పర్యాటకులు, హన్మకొండ**



కేంద్ర ప్రభుత్వం రామప్ప దేవాలయానికి కోట్ల నిధులు ఇస్తున్నప్పటికీ వాటిని అధికారులు దేవాలయ అభివృద్ధి తోపాటు పరిసరాలు, గార్డెన్ పరిశుభ్రంగా ఉండే విధంగా చక్కదిద్దాలి. గార్డెన్ అంతటా పిచ్చి మొక్కలు, చెత్తకుప్పలు, బురదతో అపరిశుభ్రంగా ఉంది. దింతో దేవాలయానికి వచ్చే పర్యాటకులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు.

## పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు

**పరకాల సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త)**

పార్టీలకు అతీతంగా లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.ఆత్మకూరు, దామెర, నడి కూడ, పరకాల పట్టణ, మండలాలకు చెందిన 111మంది అర్హులైన లబ్ధిదారులకు1కోటి11 లక్షల కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి ద్వారా 2121 మందికి 21కోట్ల 23 లక్షల 4636 రూ చెక్కులను పంపిణీ చేశామని, అలాగే సీఎంఆర్ఎఫ్ ద్వారా 2112 మందికి 6 కోట్ల 89 లక్షల 20వేల రూపాయలను పంపిణీ చేశామని అన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నామని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదిగడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్



పథకం పేదింటి ఆడబిడ్డల పెళ్ళికి వరంగా మారిందన్నారు.పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ పథకంతో రాష్ట్రంలోని ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు ఆడపిల్లల పెళ్లి భారం తగ్గిందని పేర్కొన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల కళ్యాణ లక్ష్మి చెక్కులు ఆలస్యం అయ్యాయని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో సకాలంలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను అందేలా కృషి చేస్తామని తెలిపారు.పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, ఇది ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు స్ఫూర్తిదాయకం

**పరకాల సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త)**

స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ పోరాట యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ నిస్వార్థ సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని పురపాలక సంఘం కమిషనర్ సుష్మ అన్నారు. శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగామున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్ఫూర్తితో దేశ స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొని అదే విలువలను జీవితాంతం పాటించారన్నారు.స్వాతంత్ర్య సమరయోధుడుగా, తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ముఖ్య పాత్ర పోషించారని,



వారి సేవలను స్మరించుకుంటూ జయంతి వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనకంటూ ఏమి లేకుండా బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తన ఆస్తులు మొత్తం దానం చేసిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు, మెప్మా ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దళిత రత్న అవార్డు అందుకున్న బొల్లెపాక రాజేష్

**ధర్మసాగర్ సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త)**

:డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు 2025లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే దళితరత్న అవార్డును హన్మకొండ జిల్లా తాటికాయల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు తెలంగాణ ముచ్చట్లు దినపత్రిక ఎడిటర్ తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొల్లెపాక రాజేష్ అందుకున్నారు.ఉత్సవాల కమిటీ వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు మాదిగ ఈ విషయాన్ని ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని టూరిజం ప్లాజాలో జరిగిన కార్యక్రమంలో కమిటీ వర్కింగ్ చైర్మన్ ఇటుక రాజు చేతుల మీదుగా బొల్లెపాక రాజేష్ అవార్డును స్వీకరించారు.అవార్డు స్వీకరించిన అనంతరం బొల్లెపాక రాజేష్ మాట్లాడుతూ ఈ గౌరవం వ్యక్తిగతంగా నాకు మాత్రమే కాకుండా జర్నలిజం రంగంలో కష్టపడుతున్న ప్రతి దళిత పాత్రికేయుడికి లభించిన గుర్తింపుగా భావిస్తున్నానని సమాజంలో అట్టడుగు వర్గాల గొంతుకగా నిలిచే బాధ్యత మనదని అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమానత్వం న్యాయం



కోసం కలం పాటు పడుతుందని పేదల సమస్యలు అణగారిన వర్గాల సమస్యలు వెలుగులోకి తెచ్చేందుకు నా జర్నలిస్టు ప్రస్థానాన్ని మరింత అంకితం చేస్తానని అన్నారు.అవార్డుకు ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికిఅంబెడ్కర్ జయంతి ఉత్సవాల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మైస ఉపేందర్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు వీరేందర్ మాదిగ దళిత సంఘాల నాయకులు రమేష్ సుమన్ నిర్మల్ రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి

### స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా కొండా లక్ష్మణ్ బాపూజీఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

**సెప్టెంబర్ 27, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :**

శనివారం ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. నిరంకుశ నిజాం వ్యతిరేక తెలంగాణ ఉద్యమ నాయకులలో ప్రముఖుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ కొమరం భీం జిల్లా వాంకిడి గ్రామంలో 1915 సెప్టెంబర్ 20న జన్మించాడు అని అన్నారు. నికార్సైన తెలంగాణ వాది, తెలంగాణ కోసం 1969 లో మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదిలేసి నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయ వేత్త అని అన్నారు. 1969, 2009 12 మధ్య తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన గొప్ప తెలంగాణ వాది అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న



నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు.కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. 1942 క్విట్ ఇండియా ఉద్యమ కాలంలో హైదరాబాద్ అబిడ్స్ పోస్ట్ ఆఫీస్ పై కోటి లో ఉన్న బ్రిటిష్ రెసిడెన్సి పై జాతీయ జెండా ను ఎగరవేసి సంచలన సృష్టించారు అని అన్నారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి డిప్యూటీ రీజినల్ మేనేజర్ ( ఆపరేషన్స్ ) కేశరాజు భానుకిరణ్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ దేశం కోసమే కాకుండా ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర వహించిన తెలంగాణ జాతిపిత అని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ లాంటి మహనీయుల చరిత్రను మనం మర్చిపోవద్దని వారి చరిత్రను మన భావి తరాలకు కూడా తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో రవీందర్, పిఓ డి. సైదులు, హనుమకొండ ఆర్టిసి డిస్పెన్సరీ డాక్టర్లు నాగబండి కీర్తి, మన్మోహన్ సింగ్, పిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ వీరన్న, ఏఈఎం గోపాల్ రెడ్డి, డిప్యూటీ సూపరిన్టెంట్ జయప్రకాష్, ఏవో ఆఫీస్ సూపరిన్టెంట్ సురేందర్, సీనియర్ అసిస్టెంట్ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కొట్టే ఎల్లయ్య, డిప్యూటీ ఆర్ఎం పిఏ వీరేష్ లతోపాటు ఆర్ఎం ఆఫీస్ కార్యాలయ సిబ్బంది, ఏవో ఆఫీస్ కార్యాలయ సిబ్బంది, ఆర్టీసీ డిస్పెన్సరీ సిబ్బంది పాల్గొన్నారు.






## ఇందిరమ్మ ఇల్లు.... ఇరకాటంలో ప్రజలు

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల ప్రాంతంలో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకోవాలంటే జడుచుకునే పరిస్థితి నెలకొంది. ఆ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం చెల్లించే డబ్బులకంటే రెండింతల ఖర్చు పెరిగే అవకాశం ఏర్పడుతుందని లబ్ధిదారులు ఇరకాటంలో పడిపోయారు. గత ప్రభుత్వ హయాంలో స్థలంతో పాటు డబల్ బెడ్ రూం ఇచ్చిందని గుర్తు చేస్తున్నారు. స్థలం ఉండి కూడా ఇంటి నిర్మాణం చేసుకోలేని స్థితిలో ఉన్నవారు అనేకులు ఉన్నారని చెబుతున్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం నిరుపేదలకు భారంగా మారుతోందని ప్రభుత్వం అదనంగా కొన్ని వేల రూపాయలు అందిస్తున్నట్లు చెప్పడం పట్ల కూడా సదరు లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అప్పులు చేసి ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న బిల్లులు హౌసింగ్ శాఖ అందించలేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. అలాంటి తరుణంలో రాష్ట్రంలో నాలుగు జిల్లాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన మలేషియా టెక్నాలజీ తో నిరుపేద లబ్ధిదారులకు మోడల్ హౌజ్ నిర్మించి ఇవ్వాలని కోరుతున్నారు. ఆ నిర్మాణం కూడా 45 రోజుల్లో పూర్తి అవుతుందని ప్రభుత్వం తెలపడంతో నిరుపేదలకు సొంతింటి కల సహకారం అవుతుందని ఆశపడ్డారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరమ్మ ఇండ్లు త్వరితగతిన పూర్తి కావాలంటే మలేషియా టెక్నాలజీ మోడల్ హౌజ్ శరణ్యమని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుక మున్సిపల్ కమిషనర్ సుష్మ



**పరకాల సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త**

)తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా నిర్వహించే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని పరకాల పురపాలక సంఘం కమిషనర్ సుష్మ అన్నారు.శనివారం మున్సిపల్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబరాలు పురపాలక సంఘం కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుందన్నారు. తెలంగాణ మహిళల ఆత్మీయత, ఆధ్యాత్మికత, సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీక గా నిలుస్తుంది అన్నారు. ప్రకృతిని దైవంగా పూజించి పండుగగా బతుకమ్మ పండుగ అన్నారు. ఇలాంటి పండుగలను నిర్వహించడం ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు తెలుపవచ్చు అన్నారు. భావి తరాల కు చెందిన పిల్లలకు సంస్కృతి , సాంప్రదాయాలతో పాటు విలువలను కూడా తెలపడం ముఖ్యమన్నారు. మహిళా ఉద్యోగులతో కలిసి బతుకమ్మ ఆడి , పాటలు పాడి బతుకమ్మ పండుగ సంబరాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన పగడాల

**పరకాల సెప్టెంబర్ 27 (ప్రభాత వార్త)**

పరకాల పురపాలక సంఘం విరిగిన రాజీపేట గ్రామంలో మృతుల కుటుంబాలను శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరామర్శించారు. గ్రామంలోని దాసరి సమ్మయ్య ముదిగొండ రఘు ఇటీవల మృతిచెందారు. శనివారం కాళీ ప్రసాదరావు బిజెపి నేతలతో కలిసి వారి నివాసానికి వెళ్లి మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళుర్పించి ఆర్థిక సహాయం అందజేశారు.ఆయా కుటుంబాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అధైర్యపడొద్దని కాళీ ప్రసాద్ రావుళీ ప్రసాద్ రావు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్,ప్రధాన కార్యదర్శి సంఘు పురుషోత్తం, నడికూడ మండల అధ్యక్షుడుఎరుకల దివాకర్,బూత్ అధ్యక్షులు,తడక పూర్ణచందర్,బిజెపి నాయకులు మిడిదొడ్డి నరేష్, ముత్యాల దేవేందర్, ధర్ముల దేవేందర్ గాజుల రంజిత్,జనగాని రాజు, గునిగంటి రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

# వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**పూర్తి చేసిన స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల పరిశీలన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

కాజీపేట వడ్డేపల్లి బండ్ పై వాకింగ్ చేయడానికి అనువుగా ఏర్పాట్లు చేయాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం స్మార్ట్ సిటీ పనుల పరిశీలనలో భాగం గా వడ్డేపల్లి భద్రకాళి బండ్ లపై కొనసాగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులతో పాటు వరంగల్ పరిధి పోతన నగర్ స్మశాన వాటికలో క్షేత్ర స్థాయిలో సందర్శించి పనుల పురోగతిని



అధికారులను అడిగి తెలుసు కొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇప్పటికే పూర్తి చేసిన స్మార్ట్ సిటీ పనుల పరిశీలన తో పాటు మరికొన్ని మిగిలిపోయిన పనులను వెంటనే పూర్తి చేయాలని వడ్డేపల్లి బండ్ పైన పార్కింగ్ టైల్స్ ఏర్పాటు తో పాటు గ్రావెల్ ఫిల్లింగ్ ను చేపట్టాలని కమిషనర్ అధికారు లకు సూచించారు. పోతన నగర్ శ్మశాన వాటికలో పూర్తి చేసిన అభివృద్ధి పనులను ఈ సందర్భం గా కమిషనర్ పరిశీలించారు. ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఈ ఈ రవికుమార్ స్మార్ట్ సిటీ పి ఎం సి ఆనంద్ ఒలేటి తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

## మహిళా ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**బతుకమ్మ ఆటపాటలతో దద్దరిల్లిన ఎంపీడీవో కార్యాలయం ప్రాంగణం**

**మహిళా ఉద్యోగుల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు**

వరంగల్ బ్యూరో సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలోని ఎంపీడీవో ప్రాంగణంలో మదర్ తెరిస్సా మండల సమైక్య ఏపీఎం రాజేశ్ ఆధ్వర్యంలో మహిళా ఉద్యోగులు నిర్వహించిన బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. మండలంలోని వివిధ గ్రామాల్లోని గ్రామైక్య సంఘాల ఉద్యోగులతోపాటు ఎంపీడీవో తాసిల్దార్, మండల సమైక్య కార్యాలయాల మహిళా ఉద్యోగులు తంగేడు, గునుగు, బంతి, చామంతి మొదలగు తీరొక్క పువ్వులతో బతుకమ్మలను అలంకరించి గౌరమ్మను పూజించారు. బతుకమ్మ మైదానమును తలపించే విధంగా వివిధ శాఖల మహిళా ఉద్యోగులు బతుకమ్మలతో ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలోనికి తరలిరావడంతో బతుకమ్మ ఆటపాటలతో ప్రాంగణమంతా దద్దరిల్లింది. స్వీట్లు పంచుకొని సంతోషాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో సుశీల్ మదర్ తెరిసా మండల సమైక్య అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు స్వప్న రజిత ఫరీదా సీసీ దేవేంద్ర ఎమ్మెస్ సిబ్బంది రాధిక అరుణ వివిధ శాఖల మహిళా ఉద్యోగులు సెర్ప్ సిబ్బంది గోలి కొమురయ్య, వర్గాల సుధాకర్ , శ్యాంసన్ వివో ఏలు యాకస్వామి, రాజయ్య లావణ్య సంతోష రాజేశ్వరి లతో పాటు మహిళా ఉద్యోగులు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు జీవో జారీ చేసిన విషయం తెలిసిందే ఈ నిర్ణయం పట్ల ఆ పార్టీ శ్రేణులు, బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధాన కూడలిలో స్వామివివేకనంద విగ్రహం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. రిజర్వేషన్ల అమలులో ఇది చారిత్రాత్మక నిర్ణయమన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలకు సాధ్యం కానిది కాంగ్రెస్ ద్వారానే అమలు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఇందుకు బడుగు బలహీన ప్రజలకు రాజకీయ అవకాశాలు లభిస్తాయన్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసి రిజర్వేషన్ జీవో ప్రకటనపై హైకోర్టు సీరియస్

**-పిటిషన్ విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసిన హైకోర్టు**

మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 42శాతం బిసి రిజర్వేషన్ ప్రకటించిన విషయం విదితమే. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌ను సవాలు చేస్తూ వ్యక్తి రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గవర్నర్ వద్ద బిసి బిల్లు పెండింగ్ ఉండగా రిజర్వేషన్ ఎలా ఇస్తారని హైకోర్టు ప్రభుత్వంపై సీరియస్ అయింది. పదిరోజుల వరకు ఎన్నికల ప్రక్రియ మొదలు పెట్టమని హామీ ఇవ్వాలని పేర్కొంది. ప్రభుత్వ ఆలోచన ఎంటో ఏజీ చెప్పాలని హైకోర్టు పేర్కొంది. పిటిషనర్ ఇచ్చిన పిటిషన్‌పై విచారణను అక్టోబర్ 8కి వాయిదా వేసింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్‌లను విడుదల చేయడంతో రాష్ట్రమంతట ఉత్కంఠ వాతావరణం నెలకొంది. అందులో భాగంగా మహబూబాబాద్ జిల్లాలో ఉదయం నుండి ఆశావాహుల ఎదురుచూపులు హైకోర్టు వాయిదా నిర్ణయంతో నిరాశలో మునిగారు.

## ఎర్రచెరువుతండా, బుల్యాతండాల లంబాడి జేఏసీ కమిటి ఎన్నిక

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం లోని నర్సంపేట నియోజకవర్గం లంబాడి జేఏసీ కన్వీనర్ డాక్టర్ జాటోత్ ఉదయ్ సింగ్ నాయక్ ఆదేశానుసారం గా నల్లబెల్లి మండలం లంబాడి జేఏసీ కమిటీ అధ్యక్షులు ధరావత్ భోజ్యా నాయక్ ఆధ్వర్యంలో. ఎర్ర చెరువు తండా. బుల్యా తండ లో లంబాడి జేఏసీ నూతన కమిటీ ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులు భూక్య తిరుపతి రాథోడ్. ఉపాధ్యక్షులు. బానోతు సంపతి నాయక్. కార్యదర్శి గుగులోతు మునిందర్ నాయక్. ప్రధాన కార్యదర్శులు బానోతు విజేందర్ నాయక్ పొల్య రాములు నాయక్. సలహాదారులు. లావుడియా రమేష్ నాయక్. పాడియా బాలు నాయక్ బానోతు బికో నాయక్. బానోతు భీమా నాయక్. భూక్య కూల్ సింగ్ నాయక్ కమిటీ సభ్యులు. భూక్య దేవేందర్ నాయక్. బానోతు రమేష్ నాయక్. లావుడియా రాహుల్ చౌహాన్. భూక్య రవి నాయక్. పీరియా నాయక్. భూక్య దశమ నాయక్. భూక్యరూప్ సింగ్ నాయక్. అజ్మీర వెంకన్న. లావుడియా ఆలియా నాయక్. లవ్డియ రాజు నాయక్. తదితరులు తండావాసులు పాల్గొన్నారు.

## ఏటిసిని ప్రారంభించిన ఏపీవో వసంతరావు

ప్రభాత వార్త ఏటూర్ నాగారం సెప్టెంబర్ 27:



తెలంగాణ ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ అండ్ ట్రైనింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆర్ ఐ టి ఐ నందు ఏర్పాటుచేసిన (ఏటీసీ) అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ ను స్థానిక ఐటిడిఏ ఏపీవో వసంతరావు శనివారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్ ఐ టి ఐ ప్రిన్సిపాల్ జగన్మోహన్ రెడ్డి, అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్‌గా ఏ .గోపాల్ రావు

ప్రభాతవార్త గీసిగొండ.



వరంగల్ జిల్లా జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ వారు ,రీజినల్ జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కు తాత్కాలికంగా పదవి బాధ్యతలు చేపట్టిన ఏ . గోపాల్ రావు గారిని ఘనంగా సన్మానించారు. గోపాల్ రావు గారు "రీజినల్ జాయింట్ డైరెక్టర్గా "బాధ్యతలు చేపట్టడం మా లెక్చరర్స్ అందరికీ చాలా ఆనందంగా ఉంది అని, వరంగల్ జిల్లా జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్‌వారు సంతోషాలను వెలుబుచ్చారు. ఈ సన్మాన కార్యక్రమంలో గీసుకొండ జూనియర్ కాలేజ్ లెక్చరర్ చందా రమణాకర్, బి. హరికృష్ణ, పి. ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు ఆచార్య కొండ లక్ష్మణ్‌బాబు

ఎడ్యుకేషన్ కేయూ, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :

"ఆదర్శప్రాయుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ" - ఆచార్య రాజేందర్ కట్ల కాకతీయ యూనివర్సిటీ బి.సి.సెల్ ఆధ్వర్యంలో "ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి" సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని బి.సి. సెల్ సంచాలకులు డాక్టర్ బి.సతీష్ అధ్యక్షత వహించారు, ఆడిటోరియం ప్రాంగణంలోని బిసెల్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించిన ఆచార్య రాజేందర్ కట్ల మాట్లాడుతూ "ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఒక ఆదర్శప్రాయుడు. స్వాతంత్ర్య సమరంలోనే కాకుండా, స్వాతంత్రం అనంతరం నిజాం ప్రభుత్వ వ్యతిరేక పోరాటంలో మొదటి తరం తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ఆయన జీవితం ప్రజా సేవకు అంకితం అయ్యింది. ప్రత్యేక తెలంగాణా కోసం కూడా ఆయన గళంవిప్పారు. నేటి తరానికి ఆయన జీవితం గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యులు డాక్టర్ చిర్రా రాజు, సీడీసీ డీన్ ఆచార్య పి.వరలక్ష్మీ, స్టూడెంట్ అఫైర్స్ డీన్ ఆచార్య మామిడాల ఇస్తారి, మాజీ సంచాలకులు డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ కరుణాకర్, డాక్టర్ జె.శ్రీనివాస్, తాటి దామోదర్ డాక్టర్ ఎర్రబొజ్జు రమేష్ తదితర బోధనా, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



జనగామ వార్త

# స్థానిక సంస్థల రిజర్వేషన్ అనేది రాజ్యాంగపరంగా విరుద్ధం

**- బీజేపీ గిరిజనమోర్చ జిల్లా అధ్యక్షులు బానోతు రాంకోటి**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : స్థానికసంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీ జనాభా 2011 కులగణన ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించారు. కేవలం ఓటు బ్యాంకు కోసం బిసిలకు 2024 సంవత్సర కులగణన ప్రకారం రిజర్వేషన్ ప్రకటించడం రాజ్యాంగవరంగా విరుద్ధం అని భారతీయ జనతాపార్టీ గిరిజన మోర్చ జిల్లా అధ్యక్షులు బానోతు రామకోటి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో ఎస్సీ,ఎస్టీలకు రాజకీయంగా ఈ రిజర్వేషన్లు సమాధి చేసే కుట్రలో భాగమేనని, ఎలాగంటే 100శాతం ఉన్న తండాలుగా ప్రకటించిన గ్రామ పంచాయతీలకు ఎస్సీ, ఎస్టీ జనాభా ఉన్న రిజర్వేషన్లలో జనరల్ రిజర్వేషన్ తేవడం అనేది ఏవిధంగా ఇది రాజ్యాంగ పరమైన రిజర్వేషన్ పరిధిలోకి రాదు



అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చెప్పిన విధంగా చేవెళ్ల డిక్లరేషన్‌లో 12శాతం రిజర్వేషన్ ఎస్టీలకు కల్పిస్తానని చెప్పి ఇప్పుడు మడమతిప్పారు మాట తప్పారని, ఈ రిజర్వేషన్‌కు మేము పూర్తిస్థాయిలో ఆహ్వానించడం లేదని, దీనికోసం అవసరమైతే మేము హైకోర్టుకు లేకపోతే సుప్రీంకోర్టులో న్యాయంకోసం పోరాటం చేస్తాంమన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ సోషల్‌మీడియా కోఆర్డినేటర్‌గా ఎడ్ల నవీన్

తరిగొప్పుల, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :



కాంగ్రెస్‌పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా తరిగొప్పుల మండలకేంద్రానికి చెందిన ఎడ్ల నవీన్‌కుమార్‌ను నియమిస్తూ జనగామ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి శనివారం నియామక, ఇన్సూరెన్స్ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బాధ్యతలు అప్పజెప్పిన నాయకత్వానికి, ప్రతీఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అందర్నీ సమన్వయ పరుస్తూ పార్టీ గెలుపుకు కృషి చేస్తానని అన్నారు. మండలశాఖ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ విల్లాస్ కాలనీలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

జనగామ టౌన్, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :



జనగామ జిల్లాకేంద్రంలోని శ్రీ విల్లాస్ కాలనీలో బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం కాలనీ మహిళలు ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా శనివారం ఏడో రోజు వేపకాయల బతుకమ్మగా కొలుస్తారు. ఈ బతుకమ్మను తంగేడు పూలు, గునుగు పూలు, చామంతి పూలు, గులాబీ పూలు, ఆదితర పూలతో ఏడు తీర్లుగా పేర్చి ఆడుకొని చెరువులో నిమజ్జనం చేస్తారు. కాగా, ఈరోజున బతుకమ్మకు బియ్యపు పిండిని బాగా వేయించి వేప పండ్ల ఆకారంలో తయారు చేసి అమ్మవారికి నైవేద్యంగా సమర్పిస్తారు. బతుకమ్మ వేడుకల్లో అశ్వినీ, స్వప్న, హర్షిణి, రజిత, సునీత, అనన్య, జ్యోత్స్నతోపాటు కాలనీ మహిళలు పాల్గొన్నారు.

## ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేసిన కొమ్మూరి**

బచ్చన్నపేట, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) : పేదప్రజల సంక్షేమం గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిబద్ధతతో కృషి చేస్తుందని, ప్రజలకు ఇచ్చిన హామీలలో చిత్తశుద్ధితో పనిచేస్తుందని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి స్పష్టం చేశారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని శ్రీనివాస గార్డెన్‌లో జంగిటి విద్యానాథ్ అధ్యక్షతన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరై మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్య కారణంగా ఆసుపత్రి పాలైన వారికి 5లక్షల 50 వేల మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుందన్నారు. మండలంలోని రైతాంగాన్ని ఆదుకునేందుకుగాను గోదావరి జలాలతో అన్ని చెరువులు నింపుకుంటూ వస్తున్నామన్నారు. జనగామ ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డి జనగామ నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏమీలేదని, ప్రజా ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జరగబోయే స్థానిక ఎన్నికల్లోను కాంగ్రెస్ పార్టీ అభ్యర్ధులను మెజారిటీతో గెలిపించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్యశ్రీ, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు, పలు గ్రామాల కార్యకర్తలు, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గాష్టమి మహోత్సవం నిర్వహణ

జనగామ కల్చరల్, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :



విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లాలో విజయదుర్గామాత దేవాలయంలో దుర్గావాహిని, మాతృశక్తి ఆధ్వర్యంలో దుర్గాష్టమి మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గవాహినిలు, మాతృశక్తులు పాల్గొని ఆయుధ పూజ, దుర్గామాత భజన, మహా నక్షత్రహారతి నిర్వహించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా దుర్గావాహిని సంయోజిక మాట్లాడుతూ దుర్గాష్టమి గురించి తెలియజేస్తూ మన హిందూ సనాతన ధర్మాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. స్త్రీ అంటే అబల కాదు సబల అని, యువతులకి ఏదైనా ఆపదవస్తే భయపడకుండా మహాకాళిలా ధైర్యంగా ఎదుర్కోవాలని, లవ్ జిహాద్ ప్రలోభాలకు లొంగకుండా మతమార్పిడీలకు పాల్పడకుండా ఉండాలని, తనలో ఉన్న దుర్గని మేల్కొల్పాలని సూచన ఇచ్చారు. ఈ ఉత్సవంలో జనగామ, ములుగు జిల్లా మాతృశక్తి సంయోజిక బొల్లుమణి, జనగాం జిల్లా దుర్గావాహిని సంయోజిక బొల్లు ఝాన్సీరాణి, జనగామ పట్టణ బీజేపీ మహిళా కార్యకర్త నీరజ, పిట్టల శృతి, యక్ష, సాయి వైష్ణవి, భవానీలు, జనగాం జిల్లా బీజేపీ పట్టణ అధ్యక్షుడు, విజయ దుర్గామాత ఆలయ కమిటీ చైర్మన్ పిట్టలసత్యం, వంకుదోత్ అనిత, రాజలింగ ఆరాధ్య, శ్రీకాంత్, ఉదయ్, తమ్ముడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌లో కేసిరెడ్డిపల్లి గ్రామస్తుడికి రజతం

బచ్చన్నపేట, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :



గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయంలో ఈనెల 23 నుంచి 25వరకు నిర్వహించిన 36వ సౌత్‌జోన్ అథ్లెటిక్స్‌లో బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లి గ్రామస్థుడు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్)కు చెందిన బీపీ ప్రథమ సంవత్సరం చదువుతున్న జి.సునీల్‌కుమార్ 18ఏళ్ల షాట్‌పుట్ విభాగంలో రజత పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా కేసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జితేందర్‌రెడ్డి గ్రామస్థులు, కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ టి.కళ్యాణి, అధ్యాపకబృందం, బోధనేతర ఉపాధ్యాయబృందం అభినందనలు తెలిపారు.

## వెల్మ గౌడసంఘం కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

రఘునాథపల్లి, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :



రఘునాథపల్లి మండలంలోని వెల్ది గ్రామంలో గౌడ కమ్యూనిటీహాల్లో శనివారం నూతన గౌడ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చెరుకు శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా చెర్కు అశోక్, ప్రధాన కార్యదర్శిగా పెదగోని రాజు, కోశాధికారిగా చెరుకు నర్సయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ గౌడసంఘ సమస్యలు పరిష్కరిస్తామని వారు అన్నారు.

## మత ఛాందసవాదం కాదు.. దేశభక్తి జాతీయభావనే లక్ష్యం

నర్మెట, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) :



మత ఛాందసవాదం కాదు ప్రజల్లో జాతీయ భావన దేశభక్తిని నింపడమే ఘనచరిత్ర కలిగిన ఆర్ఎస్ఎస్ ప్రధాన లక్ష్యమని రిటైర్డ్ పిజిహెచ్ఎం వివేకానంద జిల్లా సమితి సభ్యులు మేకల బాల సిద్ధయ్య అన్నారు. ఆర్ఎస్ఎస్ జయంతి ఉత్సవాలలో భాగంగా నర్మెట మండలకేంద్రంలోని వినాయక గార్డెన్స్‌లో శనివారం ఏర్పాటు చేసిన విజయదశమి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. పంచ పరివర్తన దిశగా ప్రతీపౌరుడు కృషి చేయాలని, దేశం విచ్ఛిన్నంకోసం ప్రయత్నం చేసిన శక్తులను ప్రతీపౌరుడు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. భారతదేశం కన్నతల్లితో సమానమని కొన్నిశక్తులు దేశంలో అరాచకాన్ని ప్రబలింప చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని ప్రతి పౌరుడు జాగ్రత్తగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యక్తి పరివర్తన తోనే సమాజ పరివర్తన అభివృద్ధి సాధ్యమని తెలిపారు. స్వయంసేవకులు స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## బచ్చన్నపేట ఎంపీటీసీల రిజర్వేషన్లు

బచ్చన్నపేట, సెప్టెంబరు 27 (ప్రభాతవార్త) : బచ్చన్నపేట మండలంలోని ఎంపిటిసిల రెండవసాధారణ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్లు ఖరారు చేశారు. బచ్చన్నపేట మండలంలోని రిజర్వేషన్ల ప్రకారంగా వివరాలు ఇలా ఉన్నాయి. గతంలో 2019లో ఇవ్వబడిన రిజర్వేషన్లు, ఎస్సీ, ఎస్టీ, బిసి జనాభా ప్రాతిపదికన 50శాతం మహిళా రిజర్వేషన్ల ప్రకారం లాటరీ ద్వారా నిర్ణయించారు. ఎస్సీ రిజర్వేషన్ గ్రామాలుగా కట్కూర్, పడమటికేశ్వపూర్ (మహిళ) ఉన్నాయి. బీసీ రిజర్వేషన్ల గ్రామాలుగా ఆలింపూర్ (మహిళ), బచ్చన్నపేట 2, చిన్నరామచర్ల, ఇటుకాలపల్లి (మహిళ), కొడవటూరు, నారాయణపురం గ్రామాలు ఉన్నాయి. జనరల్ రిజర్వేషన్ గ్రామాలు బచ్చన్నపేట1 (మహిళ), కేసిరెడ్డిపల్లి (మహిళ), కొన్నె, లింగంపల్లి, పోచన్నపేట గ్రామాలు ఉన్నాయి.

# అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అధిక వర్షాలతో నష్టపోయిన రైతాంగాన్ని వెంటనే ఆదుకోవాలని సిపిఎం న్యూ డెమొక్రసీ జిల్లా కార్యదర్శి రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం వర్షాకాల సీజన్లో పడుతున్నటువంటి అధిక వర్షాల వలన రైతాంగం ఎంతో ఆశలతో పంటలు సజావుగా పండించాలని కలలు కనండి రైతాంగానికి అధిక వర్షాలతో తీవ్ర నష్టం జరిగిందని వర్షాల వలన పంటలు నష్టపోయిన ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో మొక్కజొన్న పత్తి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని చేతికొచ్చిన పంటలు అధిక వర్షాల వలన పూర్తిగా ఎర్రబడి భూత ఖాతాలో రాలిపోయిందని నష్టం జరిగిందని ఇప్పటికే వేలాది రూపాయలను పెట్టుబడుల రూపంలో రైతంగం అప్పులు తెచ్చి ఖర్చు చేసిందని కనుక రైతన్న యొక్క స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నష్టపోయిన పంటలను సర్వే చేసి ఎకరాకు 50 వేల రూపాయల నష్టపోయారని అందించాలని సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ అఖిల భారత రైతు సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జ ఈ క్రమంలో అధికారుల ఉన్నటువంటి పాలకవర్గాలు రైతాంగ సమస్యలను పరిష్కరిస్తామని చెబుతూనే యూరియాకూరతర సృష్టించి కార్పొరేట్ బాలు జాతి సంస్థలకు లాభాలు చేస్తున్నాయని యూరియాను సకాలంలో అందించకుండా పోవడం మూలంగా రైతులు మహిళలు రాత్రింబవాళ్ల లైన్లో నిలబడడం మూలంగా ప్రాణాలు కోల్పోతున్న స్థితిలో రైతాంగం పరిస్థితి ఉన్నదని రైతాంగం చనిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం ఇవేమీ తమకు పట్టయే అన్నట్టుగా నిరక్ష ్యంగా వ్యవహరిస్తుందని తక్షణం యూరియాను సకాలంలో రైతాంగానికి సరఫరా చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ ఈరోజు నర్సంపేట లోని ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి మెమోరాండం ఇవ్వటం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిలభారత రైతుకుల సంఘం జిల్లా అధ్యక్షులు జక్కుల తిరుపతి, రాష్ట్ర నాయకులు ఘటి కృష్ణ, జిల్లా నాయకులు పాణి, మల్లన్న, కిషన్ ఐ ఎఫ్ టి యుజిల్లా కోశాధికారి గొర్రె ప్రదీప్, వెంకట్ రెడ్డి అన్న తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## మాధవనగర్ కాలనీలో అన్నదాన కార్యక్రమం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలంలోని ఎల్లాయిగూడెం గ్రామ శివారు మాధవనగర్ కాలనీలో శనివారం మహాన్నదాన కార్యక్రమం చేపట్టారు. దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద అధ్యక్షులు రూపిక సుమన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. ముందుగా భక్తులు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్‌ద జిల్లా వైస్ ప్రిసిడెంట్ రూపిక శ్రవణ్‌కుమార్, అంబేద్కర్ యూత్ ప్రధాన కార్యదర్శి జల్లె బాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సౌరపు సాంబరాజు, క్యాషియర్ సదిరం వినయ్, ఆర్గనైజర్ మంచాల హరీష్, ప్రచార కార్యదర్శి మంచాల ప్రసన్నకుమార్, కాలెపాక ఎల్లస్వామి తదితరులు ఉన్నారు.

## పంట నష్టపోయిన రైతంగాన్ని ఆదుకోవాలి

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతంగాన్ని నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఎంసిపిఐ(యు) నేతలు వంగాల రాగసుధ, నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, ఏఐకేఎఫ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం డిమాండ్ చేశారు. నర్సంపేట మండలంలోని మాదన్నపేట గ్రామంలో అకాల వర్షాల వల్ల పూర్తిగా పాడైన పత్తి , మొక్కజొన్న పంటలను స్థానిక నాయకత్వంతో కలిసి వారు సందర్శించారు .అనంతరం వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి ,పెట్టుబడి పెట్టిన రైతు పంట వర్షాల వల్ల పాడై పోవటం మూలంగా దుఃఖ సాగరంలో మునిగిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి పంట ఏమాత్రం కూడా అక్కరకు అక్కరకు రాని విధంగా పెట్టిన పెట్టుబడి సైతం రాలేని దుస్థితిలో ఉందన్నారు .ఈ పరిస్థితుల్లో రైతు ఏం చేయాలో దిక్కుతోచని స్థితిలో ఉన్నాడన్నారు .ఒకవైపు యూరియా అంధక పంట కాపాడుకోవడానికి అష్ట కష్టాలు పడుతున్న రైతు మరోవైపు అకాల వర్షాలు రైతులను నిండా ముంచాయన్నారు .రైతు సంక్షేమ ప్రభుత్వమని రైతుల కోసమే పని చేస్తున్నామని చెబుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం రైతు సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు .పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించి రైతాంగాన్ని ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు .తక్షణమే వ్యవసాయ శాఖ అధికారులను అప్రమత్తం చేసి గ్రామానికి ఒక అధికారిని నియమించి పంట నష్టం పై అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు .లేనిపక్షంలో రైతాంగాన్ని సమీకరించి ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు . మాదన్నపేట గ్రామ పార్టీ కార్యదర్శి అనుమాల రమేష్ ,కందికొండ సాంబయ్య , గుర్రం రవి ,ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు .

## లంబాడ జేఏసీ మండల కమిటి ఏర్పాటు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



చెన్నారావుపేట లంబాడ జేఏసీ నూతన మండల కమిటిని శనివారం ఏర్పాటు చేశారు. ఈ మేరకు డివిజన్ కన్వీనర్ డా.జాటోతు ఉదయ్‌సింగ్, కో కన్వీనర్ ఆంగోతు భద్రయ్యనాయక్, తేజావత్ వాసునాయక్, భూక్య జగన్‌నాయక్, గుగులోతు కిషన్‌నాయక్‌ల ఆధ్వర్యంలో నూతన జేఏసిని ఏకగ్రీవంగా ఎర్పాటు చేశారు. జేఏసీ నూతన కన్వీనర్‌గా బోడ మురళీనాయక్, ప్రధాన కార్యదర్శిగా మూడు రమేష్, ఉపాధ్యక్షులు కిరణ్‌లు నియమితులయ్యారు. అలాగే కమిటీ గౌరవ సలహాదారులుగా బానోతు పత్తినాయక్, బానోతు లాల్‌సింగ్, భూక్య రవీందర్, బోడ సమ్మునాయక్, ఆంగోతు వీరాసింగ్, బానోతు గణేష్, భూక్య కిషన్‌లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ మాట్లాడుతూ లంబాడీలంతా ఎల్లప్పుడు ఐక్యతను చాటుకొని హక్కులు సమస్యల సాధనకై ఉద్యమించాలన్నారు. లంబాడీ ఆత్మగౌరవ పోరాటాలు చేస్తూ కమిటిని బలోపేతం చేస్తామన్నారు. కాగా తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు.

## కొండ లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

### ఘనంగా కొండలక్ష్మణ్ బాపూజి జయంతి

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



ప్రముఖ స్వతంత్ర్య సమరయోదుడు అనగారిన వర్గాల కోసం అహర్నిషలు పోరాడిన మహనీయుడు కొండాలక్ష్మణ్‌బాపూజి 110వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో శనివారం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుమారస్వామి ముందుగా ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ లక్ష్మణ్‌బాపూజి కళలు కన్న సమసమాజం కావాలంటే బహుజనులకు రాజ్యాధికారం రావడమే అని ఆయన గుర్తు చేశారు. కొమురంభీం జిల్లా వాంకాడి గ్రామంలో సామాన్య కుటుంబంలో జన్మించిన కొండాలక్ష్మణ్‌బాపూజి స్వతంత్ర్య ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా నిజాం రాజకార్ల దౌర్జన్యాలను అగ్రకులాల భూస్వాముల వెట్టిచాకిరి, అణిచివేత, బానిసత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాల్లో పాల్గొని జనచైతన్యం చేసిన మహనీయుడని గుర్తు చేశారు. ఆ మహానుభావుడి ఆశయ సాధన కోసం నేటి యువత బహుజనులంతా ఏకం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉడుత రాజు, జక్కుల రవి, కోల లింగయ్య, భూస కుమారస్వామి, గుండెబోయిన రాజన్న, కనకం సాల్మాన్, బాబు, బుట్టి జయాకర్, తంగెళ్ల వేణు, తాడెం చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## కాత్యాయనిదేవి అలంకరణలో అమ్మవారు

నర్సంపేట, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఏర్పాటు చేసిన అమ్మవారు కాత్యాయనిదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీదేవి శరనవరాత్రి మహోత్సవములు దేవాలయ కమిటీ అధ్యక్షులు చకిలం కృష్ణమూర్తి, గర్రెపల్లి శ్రీనివాస్, మదనపల్లి ఉపేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం 6 గంటలకు పూల విరాట్ కు అభిషేకం 8 గంటలకు భక్తిలచె ఉత్సవ విగ్రహానికి అభిషేకం అనంతరం అలంకరణ మహిళా విభాగ్ వారిచే సౌందర్య లహరి పారాయణం సాయంత్రము మహిళలచే శ్రీ లలిత సహస్రనామా పారాయణం కుంకుమ పూజ, పల్లకి అనంతరం అమ్మవారికి సప్త హారతులతో శనివారం కార్యక్రమం ముగుస్తుంది. అమ్మవారు కాత్యాయని అవతారంలో దర్శనమచ్చింది. దుర్గామాతకు మరియు వాసవి అమ్మవారికి వివిధ కూరగాయలతోశాకాంబరి అలంకరణ చేశారు. ఇట్టి కార్యక్రమంలో శింగిరికొండ మాధవ శంకర్ వంగేటి గోవర్ధన్, శ్రీరాం కిరణ్, పాత శ్యాం చకలం శ్రీకాంత్ మాదారం చంద్రశేఖర్, శ్రీరాం ఈశ్వరయ్య, పాలకుర్తి శ్రీనివాస్ దేవునురి శంకర్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు మరి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## శ్రీలలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారు

దుగ్గొండి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మండలం లోని గిర్నిబావి గ్రామంలో బీరప్ప ఆలయంలో దుర్గాదేవి, నవరాత్రి ఉత్సవాలు శనివారం నాటికి ఆరో రోజుకు చేరుకుంది. దుర్గామాత శ్రీలలిత త్రిపుర సుందరి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారు. హోమం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో పూజరులు భక్తులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి మండల ఎంపిటిసిల రిజర్వేషన్లు ఇవే

నల్లబెల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తూ స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల పద్ధతిని డ్రా పద్ధతి ద్వారా జిల్లా పరిషత్ కార్యాలయంలో శనివారం సంబంధిత అధికారులు ఎలక్షన్ కమీషన్ ఖరారు చేశారు. మండలంలోని నందిగామ కన్నారావుపేట గ్రామాలకు ఎంపిటిసిలు ఎస్టీ రిజర్వేషన్‌గా నారక్కపేట గ్రామానికి ఎస్టీ రిజర్వేషన్ మేడపల్లి రాంపూర్, అర్షనపల్లి, నల్లబెల్లి, రంగాపూర్ గ్రామాలకు బీసీ రిజర్వేషన్లుగా రాంపూర్ గోవిందాపూర్, లెంకాలపల్లి గ్రామాలకు ఎంపిటిసిలుగా ఓసీలను డ్రా పద్ధతి ద్వారా ఎంపిక చేసినట్లు ఎంపిడివో రవి పేర్కొన్నారు.

# బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి బాపూజీ కృషి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**భూపాలపల్లిలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహావిష్కరణ**

భూపాలపల్లి, సెప్టెంబర్27, ప్రభాతవార్త

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం కృషి చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పేర్కొన్నారు. ఈరోజు శనివారం భూపాలపల్లి మంజూరునగర్ లోని పాత కలెక్టరేట్ కూడలిలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ తొలితరం ఉద్యమనాయకుడిగా, నిబద్ధత కలిగిన గొప్ప రాజకీయవేత్తగా ఎంతో పేరు తెచ్చుకున్న బాపూజీ జీవితం భావితరాలకు ఆదర్శమన్నారు. బహుజన నేతగా పద్మశాలీలను సంఘటితం చేసేందుకు ఎంతో కృషి చేశారన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం నాడు మంత్రి పదవికి కూడా రాజీనామా చేసి మలిదశ తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి కలిగించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, కొండా లక్ష్మణ్ బాపూజీ



విగ్రహ కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్లు అడ్డగట్ల శ్రీధర్, గూట్ల తిరుపతి, ఇప్పకాయల నరసయ్య, సీనియర్ జర్నలిస్టులు మెండు రవీందర్ , అంకం నరసయ్య ,పద్మశాలి సంఘం నాయకులు భాగవతం బిక్షపతి, గోనె భాస్కర్, భీమనాదుల సత్యనారాయణ, కుసుమ కృష్ణమోహన్, షేర్ కుమార్, కుసుమ సుధాకర్, బాసాని వెంకటేశ్వర్లు, చిప్ప సాయిరాం, కొలిపాక ప్రసాద్, కేతన్ అనిల్ కుమార్, పేరాల వెంకటేశం, వంగ కుమారస్వామి, బొద్దుల శంకర్, వావిలాల రమేష్, గాదె రమేష్, తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రి కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, రాష్ట్ర చీఫ్ అడ్వైజర్ బాసాని చంద్రప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వనమాల శంకర్, రాష్ట్రీ కార్యాలయం ఇన్చార్జ్ వడిచెర్ల మారుతి, మీడియా ఇంచార్జ్ మామిడాల సంపత్, బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ జిల్లా కోఆర్డినేటర్ కొత్తూరు రవీందర్, నాయకులు ముల్కల సురేష్, రేణిగుంట్ల మహేష్ హాజరై విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పిం చడం జరిగింది.

**కలెక్టరేట్ లో :** భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడీవోసీ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. అనంతరం కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి కలెక్టర్ తో కలిసి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు పద్మశాలి కుల సంఘ పెద్దలు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్నో ప్రజా పోరాటాలు చేసిన ఘనత కొండా లక్ష్మణ్ బాపూజీకి దక్కుతుంది

**కొండా లక్ష్మణ బాపూజీ గారిని గుర్తించినది కేసీఆర్**

**మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**

భూపాలపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టిన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ పుట్టింది స్వాతంత్ర్య ఉద్యమం నుండి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఎన్నో ప్రజా పోరాటలలో పోరాడిన మన ప్రో. కొండా లక్ష్మణ్ బాపూజీ గారి నివాసంలో,అలాంటి మహోన్నతమైన వ్యక్తి యొక్క దీరత్వాన్ని తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు భావితరానికి గుర్తుండిపోయేలా ట్యాంక్ బండ్ మీద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, వారి పేరు హార్టికల్చర్ యూనివర్సిటీకి పెట్టి గౌరవించడం జరిగిందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు అన్నారు.ఈరోజు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని వారి విగ్రహానికి పూలమాల వేసి వినమ్ర నివాళులర్పించి, వారి పోరాట స్ఫూర్తిని భావితరాల యువత పునికి పుచ్చుకుని ఆదిశగా పని చేయాలని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి కోరారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డికి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ కన్వీనర్ ఎలగొండ రాజేంద్రప్రసాద్, కో కన్వీనర్ అడ్డగట్ల శ్రీధర్ లు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గొర్లవీడు గ్రామ సీనియర్ నాయకులు పినిగాని నరసయ్య మరియు పద్మశాలి కుల పెద్దలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.వారి వెంట భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కటకం జనార్ధన్, సెగ్గం సిద్దు, నూనె రాజు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## దుర్గా మాత ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

భూపాలపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి పట్టణంలోని కేటీకే 1 ఇంక్లైన్ మరియు కేటీకే ఓసిపి 2 ప్రాజెక్టు ఆలయాల్లో జరిగిన దుర్గా మాత పూజల్లో సింగరేణి భూపాలపల్లి ఏరియా జీఎం రాజేశ్వర్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ఆయా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... దుర్గా మాత చల్లని దీవెనలు, ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలన్నారు. అమ్మవారి కృపతో ప్రజలంతా దినదినాభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే దుర్గా దేవీని వేడుకున్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## నేతాజీ యూత్ ఆధ్వర్యం లో దుర్గామాత మహోత్సవాలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:



శ్రీ దుర్గా మాత శరన్నవరాత్రుల మహోత్సవాలలో భాగంగా శ్రీ నేతాజీ యూత్ సుభాష్ కాలనీ ఆధ్వర్యంలో అమ్మవారికి 108 రకాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించారు. పురోహితులు లక్ష్మణ చారి వేదమంత్రాలతో ఘనంగా పూజలు జరిపించారు.. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు చుంచుల మహేష్, వెంకటేష్, రావుల శీను, కలవేన శ్రీమన్, భవన్ శంకర్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**జయశంకర్ వార్త**

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## ఘనంగా అంబేద్కర్ యువజన సంఘం ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త ;



తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం 49వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జెండాను మండల ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రతాప్ ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ పుల్ల మల్లయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ యువజన సంఘాన్ని జేబీ రాజు నిర్మించి, రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని పేర్కొన్నారు. అన్నగారిన వర్గాల అభివృద్ధి కి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చేసినట్లు చెప్పారు. భారత రాజ్యాంగం ద్వారా ప్రపంచ మేధావి అయిన అంబేద్కర్ రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలకు అత్యంత ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. అగ్రవర్ణాల, భూస్వాముల ఆవడాలను అరికట్టడానికి అంబేద్కర్ సంఘం ఏర్పడిందని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం సాంస్కృతిక కార్యదర్శి, నాయకులు అంబేద్కర్ వాదులు గడ్డం సదానందం, పర్లపల్లి కుమార్, అంబాల రాజు, పాముకుంట్ల చందర్, గుర్రం తిరుపతి, మైదం మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల పంచాయతీల రిజర్వేషన్లు ఖరారు

**చిట్యాల మండల జడ్పిటిసి,**

**ఎంపీపీ స్థానాలు బీసీ జనరల్ గా కేటాయింపు**

చిట్యాల సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

స్థానిక సంస్థల, పంచాయతీ ఎన్నికల రిజర్వేషన్లు శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో రిజర్వేషన్లను ఖరారు చేశారు. చిట్యాల మండల ఎంపీపీ ,జడ్పిటిసి స్థానాలకు బీసీ జనరల్ గా ఖరారు చేశారు. చిట్యాల మండలంలో 12 ఎంపీటీసీలు ఉండగా వాటికి రిజర్వేషన్లను కేటాయించారు.గిద్దముత్తారం జనరల్ మహిళ, అందుకుతండ ఎస్సీ జనరల్ , నైన్ పాక జనరల్ మహిళ, జడల్ పేట జనరల్, ఒడితల ఎస్టీ జనరల్, గోపాల్ పూ ర్ బీసీ జనరల్, చల్లగరిగ బీసీ మహిళ, జూకల్ బిసి జనరల్, తిరుమలాపురం బీసీ జనరల్, చిట్యాల 1 ఎస్సీ మహిళ, చిట్యాల 2 బీసీ మహిళ, నవాబుపేట జనరల్ గా ప్రకటించారు. అలాగే మండలంలో ఉన్న 26 గ్రామపంచాయతీలకు26 సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు కేటాయించారు. అందుకుతండ జనరల్ మహిళ, బావు సింగ్ పల్లి బీసీ, చైన్ పాక ఎస్టీ జనరల్, చల్లగరిగ ఎస్సీ ,చింతకుంట రామయ్య పల్లి బీసీ మహిళ, చిట్యాల బీసీ మహిళ ,దూత్ పల్లి ఎస్సీ మహిళ, గిద్ద ముత్తారం బీసీ మహిళ, గోపాలపురం బీసీ, గుంటూరు పల్లి జనరల్ ,జడల్ పేట జనరల్ మహిళ, జూకల్ ఎస్సీ మహిళ, కైలాపూర్ జనరల్ , కాల్వ పల్లి జనరల్, కొత్తపేట జనరల్ మహిళ, ముచినిపర్తి బిసి, నవాబుపేట ఎస్సీ ,నైన్ పాక జనరల్, రామచంద్రపురం బీసీ మహిళ, తిరుమలాపురం ఎస్సీ, వరికోలు పల్లి జనరల్ మహిళ, వెంచరామి బీసీ మహిళ ,ఒడితల బిసి, ఎలేటి రామయ్య పల్లి బీసీ ,లక్ష్మీ మ్రపురం తండా ఎస్టీ మహిళ, పాసిగడ్డ తండా ఎస్టీ జనరల్, గా రిజర్వేషన్లు కేటాయించడం జరిగిందని మండల అధికారులు తెలిపారు.



# లీగల్ వాలంటీర్లు తమ కర్తవ్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలి

**-జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి**

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**

పారా లీగల్ వాలంటీర్లు తమ కర్తవ్యాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా జడ్జి మహ్మద్ అబ్దుల్ రఫి అన్నారు. శనివారం జిల్లా న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో వాలంటీర్లకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతూ ఎక్కడో మారుమూల ప్రదేశంలో ఉన్న ప్రజలకు చట్టాల గురించి అవగాహన కల్పించడం న్యాయమూర్తులు, న్యాయవాదులతో సాధ్యమయ్యే పనికాదని అందుకే ఆయా గ్రామాల నుండి ఆసక్తి ఉన్న వ్యక్తులను ఎంపిక చేసి పారా లీగల్ వాలంటీర్లుగా శిక్షణ ఇస్తున్నట్లు




తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత వీరు న్యాయ సేవాధికార సంస్థకు, న్యాయార్ధులకు మధ్య వారధిగా నిలుస్తారని ఆకాంక్షించారు. చట్టాలు అందరికి అవసరమేనని అన్నారు. చట్టాల గురించి తెలుసుకొని అవసరమైన వారికి వాటి గురించి వివరించినప్పుడే ఈ శిక్షణకు సార్ధకత ఉంటుందన్నారు.

-న్యాయ సేవాధికార కార్యదర్శి షాలిని మాట్లాడుతూ నేడు యువత మొబైల్, గంజాయి మొదలగు వాటి పట్ల ఆకర్షితులవుతున్నారని వీటికి వ్యతిరేకంగా పారా లీగల్ వాలంటీర్లు పనిచేయాలన్నారు. బాల్య వివాహాలను నిరోదించడానికి వాలంటీర్లు ప్రయత్నం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు స్వాతి మురారి, కృష్ణతేజ్, న్యాయవాదులు వై.సి మల్లారెడ్డి, చిన్న మహేందర్, సమన్వయకర్త వసుంధర తదితరులు పాల్గొన్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## తొలితరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్

**బయ్యారం,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమంలో తొలితరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజి అని బయ్యారం మండల కాంగ్రెస్‌పార్టీ నాయకులు సూరం సుధాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన జయంతిని పురస్కరించుకొని బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కొండా లక్ష్మణ్ బాపూజి జీవితం భావితరాలకు ఆదర్శనీయం అన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా తన జీవితాంతం పరితపించారని సుధాకర్‌రెడ్డి ప్రశంసించారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో బాపూజి జయంతి వేడుకలు

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**



తెలంగాణ ఉద్యమకారుడు కొండ లక్ష్మణ్ బాపూజి జయంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్ డిఎస్పి శ్రీనివాస్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా డిఎస్పి గంగ్రాతి మోహన్ పుష్పగుచ్చాలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సైబర్‌క్రైమ్ ఇన్‌స్పెక్టర్ నరేందర్, ఎస్.బి ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఆర్.ఐలు భాస్కర్, నాగేశ్వర్‌రావు, సోములు, ఎస్సై వెంకన్న, ఆర్.ఎస్సై రాధాబాబు, సీసీ చంద్రకాంత్, పోలీస్ సిబ్బంది పాల్గొని బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**-సీనియర్ సివిల్ జడ్జి శాలిని**

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**

జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ఇందిరా నగర్ లోని బాలుర చిల్డ్రన్ హోంలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు మెడికల్ క్యాంపు నిర్వహించినట్లు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి శాలిని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు వివిధ రకాలపై సీజనల్ వ్యాదులపై వైద్యబృందంచే పరీక్షలు చేయించి మందులు అందజేయడం జరిగిందన్నారు. వర్షాకాల సీజన్ కావడం వలన సీజనల్ వ్యాదులు ప్రబలే అవకాశం ఉందని, పిల్లలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించి శుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలన్నారు.

-ప్రభుత్వ వైద్యశాల ఆర్.ఎం.వో డాక్టర్ జగదీశ్వర్ మాట్లాడుతూ చిల్డ్రన్ హోంలో ఉండే పిల్లలకు ఏదైనా జబ్బు వస్తే వెంటనే తమను సంప్రదించాలని వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని హామి ఇచ్చారు. అదేవిధంగా పిల్లలు ఒక్కొక్కరికి ఒక్కొక్క నోట్‌బుక్ పెట్టి దాంటో వారి వ్యాది చరిత్రను రాయమని సలహా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రదీప్, డాక్టర్ రాంబాబు, చిల్డ్రన్ హోం సూపరింటెండెంట్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా బాపూజి జయంతి వేడుకలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజి జయంతి వేడుకలను జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ బాపూజి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాపూజి చేసిన సేవలను స్మరించుకున్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాసరావు, హార్టికల్చర్ అధికారి మరియన్న, జిల్లా అధికారులు శ్రీనివాసరావు, పవన్‌కుమార్, సంఘం నాయకులు వెంకన్న, సి.హెచ్ వెంకటేశ్వర్లు, రమేష్, అశోక్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏటిసి కేంద్రం ప్రారంభం

**మహబూబాబాద్ టౌన్,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**




మహబూబాబాద్ జిల్లాకేంద్రంలోని జిల్లా ఎస్పి కార్యాలయంలో ఏటిసి కార్యాలయం ప్రారంభించడం సంతోషకరంగా ఉందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళినాయక్ అన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో 45ఏటీసి కేంద్రాలను ప్రారంభించారని అందులో భాగంగా మహబూబాబాద్‌లో ఏటీసి కేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. గతంలో ఐటిఐ సెంటర్‌ను ఏర్పాటు చేశారని, గత ప్రభుత్వంలో నిరుద్యోగులు ఉపాధి లేక వ్యసనాలకు బానిసైయ్యారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులకు నట్టేట ముంచిందని, కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ సర్కార్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన నాటి నుండి అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు తెలిపారు. అదేవిధంగా అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్లో ప్రతి సంవత్సరానికి జిల్లా నుండి 170మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. జిల్లాలో 63కోట్లతో టాటా గ్రూప్ సహకారంతో ఏటిసి సెంటర్ ప్రారంభించడం జరిగిందని, శిక్షణ పొందిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఉపాద్యాయులు, జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి మండల కోఆర్డినేటర్‌గా శ్రీనివాస్

**బయ్యారం,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**



మండలంలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ మండల కోఆర్డినేటర్‌గా తుమ్మల శ్రీనివాస్ నియమితులైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీ అభ్యర్ధుల గెలుపు కోసం కృషిచేస్తానని, కార్యకర్తలు, నాయకులు సమిష్టికృషితో ముందుకు సాగాలన్నారు. తన పదవికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రామ చంద్రారావు, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిఘటన పోరాటాలకు మహిళలు సిద్ధం కావాలి

**గార్ల,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**




దేశవ్యాప్తంగా మహిళలపై మతోన్మాదులు చేస్తున్న దాడులు, హత్యాచారాలను ప్రతిఘటించేందుకు మహిళలు పోరాటాలకు సిద్ధం కావాలని పిఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగవిజయ్ పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ భవన్‌లో శనివారం తిరుపతమ్మ అధ్యక్షతన జరిగిన శిక్షణా తరగతుల్లో ఆమె మాట్లాడుతూ బిజెపి హయాంలో మహిళలు, చిన్నారులపై లైంగిక వేదింపులు ఎక్కువ అవుతున్నాయన్నారు. మహిళా రక్షణ చట్టాలను కఠినంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను ఇంటికి పరిమితం చేయడం కోసం ఉద్యోగాల్లో రాణించడకుండా పాలకులు హిందూభావజాలాన్ని ఎక్కిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఊకే పద్మ, జడ ఐలమ్మ, అనురాధ, బిన్నక్క, కవితా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రుద్ర సేవాసమితి ఆధ్వర్యంలో చేయూత

**బయ్యారం,సెప్టెంబర్27,ప్రభాతవార్త:**



మండలం లోని ఉప్పలపాడు గ్రామ పంచాయతీ జనార్ధనపురం గ్రామానికి చెందిన రుద్రసేవా సమితి, రుద్ర ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. జనార్ధనపురం గ్రామంలో ఇటీవల వీసారపు భాగ్యమ్మ మరణించగా ఆమె కుమారుడు విజయ్‌రెడ్డి, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి వారి కుటుంబానికి 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సరుకులు, పుస్తకాల పంపిణీ

తొర్రూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



తొర్రూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ డాక్టర్ సూర్నం రామ నర్సయ్య ఆధ్వర్యంలో నితిన్ ఫౌండేషన్ లో శనివారం వంద మంది విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ స్కాలర్ షిప్ పై పుస్తకాల పంపిణీ, ముడుపు రవీందర్ రెడ్డి కుమారుడు, కుమార్తె బాబు రెడ్డి,మహాలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా బియ్యం నిత్యవసర సరుకులను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ కుందూరు రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులను గుర్తించి సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కూల్ గ్యాట్ డాక్టర్ కిరణ్ కుమార్,ఆర్ సి దామెర సరేష్, క్లబ్ సెక్రటరీ ముడుపు రవీందర్ రెడ్డి, ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్,లయన్ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన దేవిశరణనవరాత్రి ఉత్సవాలు

భూపాలపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



మంజూరునగర్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవిశరన్నవరాత్రి ఉత్సవాలు ఆరవ రోజుకి చేరుకున్నాయి. దుర్గమ్మ శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. శ్రీచక్ర అధిష్టాన దేవతగా, పంచదశాక్షరీ మంత్రాధిదేవతగా,కొలిచే భక్తులకు అమ్మవారు వరప్రదాయినిగా నిలుస్తారు. శనివారం పూజ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని,తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. పూజ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే, ఆలయ ధర్మకర్త గండ్ర వెంకట రమణా రెడ్డి జ్యోతి పాల్గొన్నారు.

## ఏటూర్ నాగారంమండల సర్పంచుల ఎంపీటీసీల రిజర్వేషన్లు

ప్రభాతవార్త ఏటూరు నాగారం సెప్టెంబర్ 27:

మండలంలో 12 గ్రామ పంచాయతీలకు గాను శనివారం రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయి ఏటూరు నాగారం గ్రామపంచాయతీ బీసీ జనరల్, రామన్నగూడెం బీసీ మహిళ, శంకరాజు పల్లి ఓసి జనరల్, రొయ్యూరు ఎస్సీ జనరల్, కోయగూడా ఎల్లాపూర్ ఎస్టీ జనరల్, అల్లం వారి ఘన్పూర్ ఎస్టీ మహిళ, ముల్లకట్ట ఎస్టీ జనరల్, కొండాయి ఎస్టీ మహిళ, శివాపూర్ ఎస్టీ మహిళ ,చల్పాక ఎస్టి జనరల్, చిన్న బోయినపల్లి ఎస్టీ జనరల్ ,షాపెల్లి ఎస్టి జనరల్, మరియు ఏటూరు నాగారం మండలంలో9 ఎంపీటీసీలు గాను రిజర్వేషన్లు ఏటూర్ నాగారం ఒకటో ఎంపిటిసి ఎస్సీ మహిళా 2 బీసీ జనరల్3 బీసీ మహిళ4 ఎస్టి జనరల్5 చిన్న బోయినపల్లి ఎస్టి మహిళ6 రామన్నగూడెం బీసీ జనరల్7 చల్పక జనరల్ 8శంకరాజు పల్లి బీసీ మహిళ 9 కొండాయి ఎస్సీ జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రత్యేక బతుకమ్మ

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

భూపాలపల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త



తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఔన్నత్యానికి బతుకమ్మ పండుగ ప్రతీక అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం సాయంత్రం భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంతో పాటు జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలతో, కలెక్టరేట్లో వివిధ శాఖల మహిళా ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే బతుకమ్మ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ.., ప్రపంచ సంస్కృతిని సాంప్రదాయాలు తెలంగాణ ప్రత్యేకతను చాటుతోందని అన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో ముడిపడి ఉన్న ఒక ప్రత్యేకమైన పండుగ అని అన్నారు. తెలంగాణ సామూహిక జీవన విధానానికి, ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనంగా నిలుస్తుందన్నారు. ఎంగిలి పూల నుండి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులలో ఆడబిడ్డలు అందరూ కలిసి బతుకమ్మ పాటలతో పండుగ జరుపుకుంటారని, ఈ పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. అదేవిధంగా, భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## స్థానిక సంస్థల లో యాదవుల జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి

**తెలంగాణ యాదవ మహాసభ ములుగు జిల్లా అధ్యక్షులు మాదం సాగర్ యాదవ్**

ములుగు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త :

ములుగు జిల్లా కేంద్రం లో తెలంగాణ యాదవ మహాసభ జిల్లా కమిటీ సమావేశం మండల అధ్యక్షులు గొర్రె శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు సాగర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42!! రిజర్వేషన్లు ఖరారు చేసిన దరిమిలా యాదవ జనాభా దామాషా ప్రకారం కాంగ్రెస్ బి ఆర్ ఎస్ బీజేపీ పార్టీలు కుల జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలి అందులో యాదవుల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థల లో సీట్లు ఏ పార్టీ అమలు చేస్తుందో ఆపార్టీకి యాదవులు కట్టుబడి ఓట్లు వేస్తారని జిల్లా అధ్యక్షులు సాగర్ యాదవ్ తెలిపారు. ఇదే కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ అధ్యక్షులు బైకని విష్ణు యాదవ్ మాట్లాడుతూ ములుగు జిల్లా లో యాదవ సదస్సు ను స్థానిక సంస్థల ఎన్నికలముందు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యేషబోయిన సాంబయ్య యాదవ్ కోరే రవి యాదవ్, ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు నర్రావుల వెంకటేశ్వర్లు యాదవ్, ఉపాధ్యక్షులు వేల్పుల బుచ్చయ్య యాదవ్ జిల్లా కార్య దర్సులు నర్రావు ల ప్రసాద్ యాదవ్, కన్నె బోయిన సమ్మయ్య యాదవ్, బక్కరాజ్ కుమార్ యాదవ్, బండి మల్లేష్ యాదవ్, వేంకటాపూర్ మండల అధ్యక్షులు కాగిత రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలు

ఇనుగుర్తి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండలంలోని చిన్న ముప్పారం గ్రామంలో పద్మశాలి పోపా జిల్లా నాయకులు భోగ అనిల్ ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి ఘనంగా నిర్వహించారు వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం నిరంకుషానికి వ్యతిరేకంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుడని తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు గోనే పరమేశ్వర్,గోనె శ్రీనివాస్,గణపురం అశోక్,వెంకట్రాం నర్సయ్య, బీ సి నాయకులు రాయిలి శేఖర్,గాడి పెల్లి బుచ్చయ్య,నరేష్,యాకయ్య,రాజు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీడీవో కార్యాలయంలో మహిళా వార్డు నెంబర్ల పై డ్రా

**ఇంచార్జ్ ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించిన పార్థసారధి**

ఇనుగుర్తి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం మండలంలోని వివిధ గ్రామాల మహిళా వార్డు నెంబర్లను అఖిలపక్షం ఆధ్వర్యంలో లాటరీ పద్ధతిలో తాసిల్దార్ తరంగిణి పర్యవేక్షణలో డ్రా నిర్వహించారు అలాగే మహబూబాబాద్ లో యంపివో గా విధులు నిర్వహిస్తున్న పార్థసారధి అదనపు బాధ్యతలతో ఎంపిడివో గా బాధ్యతలు శనివారం స్వీకరించారు అనంతరం మండలానికి చెందిన కార్యదర్శిలు, పలువురు నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు అంతకుముందు ఇక్కడ విధులు నిర్వహించిన హరి ప్రసాద్ పదోన్నతి పై అదిలాబాద్ వెళ్లారు ఈ కార్యక్రమంలో బైరు అశోక్ గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డి,చిన్నాల కట్టయ్య,పిఏసిఎస్ డైరెక్టర్ కొట్టం రాము,దార్ల రామ్మూర్తి,శ్రీనివాసరెడ్డి,గండు నాగయ్య, కొయ్యడి యాకాంతం, తుమ్మనపల్లి సతీష్,చందు,మురళి, దేవేందర్, సురేష్, పంచాయతీ కార్యదర్శులు లక్ష్మీ మ్రకాంత్, వినోద్,అనిల్, నరేష్, వాణి, అశోక్, ముఖేష్ వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## భద్రకాళి ఆలయంలో మహా చండీ హోమం

తొర్రూరు సెప్టెంబర్ 27 ప్రభాతవార్త



మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి దేవాలయంలో 6వ రోజు చతుర్ద శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా అమ్మ వారు భక్తులకు దర్శనం ఇచ్చారు.ఈ సందర్భంగా వేద పండితులైన వరంగల్ భద్రకాళి ఆలయ అర్చకులు అన్నావజల గోపి శర్మ హాజరై తొర్రూరు భద్రకాళి ఆలయంలో మహా చండీ హోమం నిర్వహించారు. ఆలయ అర్చకులు వెన్నప్ప సంతోష్ శర్మ ఆధ్వర్యంలో శనివారం హోమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మెరుగు మల్లేశం గౌడ్, వెలుగు మురళి,సంతోష్,రఘు, మహేష్, నవీన్, ఉమా, సౌజన్య అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సర్కారు దవాఖానాలో బతుకమ్మ సంబురాలు

గూడూరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



బతుకమ్మ సంబురాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ సంస్థల్లో కూడా ఘనంగా జరుపుకోవాలన్న ప్రభుత్వ పిలుపులో భాగంగా శనివారం గూడూరు సిహెచ్‌సి ప్రాంగణంలో ఆసుపత్రి సిబ్బంది బతుకమ్మ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా భారీ బతుకమ్మతో పాటు మరికొన్ని బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చిన సిబ్బంది వాటిని ఆసుపత్రి ప్రాంగణంలో ఉంచి పూజలు నిర్వహించారు. డిజె బతుకమ్మ పాటల మధ్య బతుకమ్మల చుట్టు నృత్యాలు చేసారు. ఈ వేడుకల్లో ప్రత్యేక అతిథిగా పాల్గొన్న డిసిహెచ్ఓ చింత రమేష్‌తో పాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరన్నలు సిబ్బందితో కలిసి నృత్యం చేసారు. ఈ సందర్భంగా డిసిహెచ్ఓ మాట్లాడుతూ ఆడబిడ్డల అనుబంధానికి అద్దం పట్టే ఈ బతుకమ్మ వేడుకలకు అతి పురాతన చరిత్ర ఉందని, మానవ సంబంధాలను పెంపొందించేందుకు ఈ పండుగ తోడ్పడుతుందని అన్నారు. జిల్లా ప్రజలకు ఆయన ఈ సందర్భంగా బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ బతుకమ్మలకు నగదు బహుమతి అందజేయడంతో పాటు మహిళా ఉద్యోగులను సన్మానించారు. ఈ వేడకల్లో వైద్యులు యమున, శ్రవంతి, అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

## వార్డుల రిజర్వేషన్ కొరకు డ్రా నిర్వహణ

గూడూరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కొనసాగుతున్న రిజర్వేషన్ల ప్రక్రియలో భాగంగా శనివారం గూడూరు మండలంలో కూడా ఈ హడావిడి చోటు చేసుకుంది. మండలంలోని పలు గ్రామపంచాయతీల వార్డుల్లో సగం మహిళలకు కేటాయించే ప్రక్రియను డ్రా పద్దతిలో కొనసాగించారు. మండలంలో మొత్తం 41 గ్రామపంచాయతీలుండగా అందులో 12 గ్రామపంచాయతీల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ పూర్తిగా లేదని గుర్తించిన అధికారులు మహిళా వార్డుల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. ఈమేరకు గూడూరు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండలానికి చెందిన వివిధ రాజకీయపార్టీల నాయకుల సమక్షంలో ఎంపిడిఓ సత్యనారాయణ ఈ డ్రా తంతు కొనసాగించారు. మండలంలోని అప్పరాజుపల్లి, బొద్దుగొండ, గన్యచక్రుతండా, హరిశ్చంద్రుతండా, గోవిందాపురం, గుండెంగ, కొల్లాపురం, మదనాపురం, మచ్చర్ల, పొనుగోడు, తీగలవేణి, తెజావత్‌రాంసింగ్‌తండా గ్రామపంచాయతీల్లో మహిళలకు 50 శాతం వార్డుల కేటాయింపు పూర్తి స్థాయిలో లేకపోవడంతో ఉన్నవి పోను మిగతా వాటిని డ్రా పద్దతిలో కేటాయింపు జరిపి పూర్తి చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శులు అశోక్, భీమానాయక్, సత్యనారాయణ, శేఖర్, మోహన్, సిబ్బంది దీపిక, గీత పాల్గొన్నారు.

## రైతుల సేవకోసం పిఎసిఎస్ కృషి

గూడూరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



తమ సంఘ పరిధిలో సభ్యులుగా ఉన్న రైతులకు అన్ని రకాల సేవలందించేందుకు పాలకవర్గం కృషి చేస్తున్నదని గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి అన్నారు. పిఎసిఎస్ ప్రాంగణంలో శనివారం నిర్వహించిన మహాజనసభలో ఆయన మాట్లాడారు. రైతులకు సకాలంలో పంటరుణాలు అందించడంతో పాటు ఎరువులు అందించడం ఆ తర్వాత కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వ మద్దతు ధరకు ధాన్యం సేకరించడం జరుగుతున్నదన్నారు. ఈ సీజన్‌లో యూరియా ఇబ్బంది కొంతమేరకు ఉన్నా రైతుల అవసరాల మేరకు అందించే ప్రయత్నం చేయడం జరుగుతున్నదని, ఇప్పటివరకు పిఎసిఎస్ ద్వారా యూరియా సహా సుమారు 36 వేల ఎరువుల బస్తాలు విక్రయించడం జరిగిందన్నారు. పిఎసిఎస్‌లో 8405 మంది రైతులు సభ్యులుగా ఉండగా అందులో 1447 మంది రుణాలు పొందగా రూ.10.78 కోట్ల పరపతి వ్యాపారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత రబిలో కొనుగోలు కేంద్రాల ద్వారా 1.94 లక్షల బస్తాల ధాన్యం ఖరీదు చేసి రూ.17.99 కోట్ల వ్యాపారం చేసినట్లు తెలిపారు. సంఘ అభివృద్దికి రైతులు తమ వంతు సహాయసహకారాలు అందించాలని కోరారు. ఈ సభలో వైస్‌చైర్మన్ వేం శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్లు దొనికె యాకాంబరం, తెజావత్ బాల్యా, కత్తి కృష్ణ, కందిక సంతోష, నలమాస యాకయ్య, తప్పల జయపాల్, ఎస్‌కె యాకుబ్‌పాషా, ఎడ్ల రమేష్, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అందాల నెలవు మన పర్యాటకం

**కంఠార్ డీ వో రాథోడ్ రమేష్‌అలరించిన సాంస్కృతిక ఉత్సవాలుపాఠశాల విద్యార్థులకు ప్యాకేజీ టూర్ హరిత కాకతీయలో ఘనంగా పర్యాటక ఉత్సవాలు**

సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:చరిత్రను, మన సంస్కృతి తెలిపే గొప్ప పర్యాటక ప్రాంతాలు ఉన్న ప్రదేశం మన ఒరుగల్లు అని ఆర్డీవో రాథోడ్ రమేష్ అన్నారు. సెప్టెంబర్ 27 ప్రపంచ పర్యాటక దినోత్సవం పురస్కరించుకొని శనివారం నాడు హరిత కాకతీయలో సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. జిల్లా పర్యాటక శాఖ అధికారి యం. శివాజీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాథోడ్ రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జిల్లా పర్యాటక రంగం అభివృద్ధికి సూచికగా ఎదుగుతున్నది అని అన్నారు. రామప్ప, లక్నవరం, మేడారం, వెయ్యి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్, మేడారం లాంటి చాలా పర్యాటక ప్రాంతాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి అని అన్నారు. అనంతరం జిల్లా పర్యాటక శాఖ అధికారి యం శివాజీ మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో అనేక పర్యాటక ప్రాజెక్టులు చేపట్టినట్లు తెలిపారు. . ప్రముఖ సామాజిక వేత్త నిమ్మల శ్రీనివాస్ వ్యాఖ్యాతగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ అధికారులు హరిత కాకతీయ మేనేజర్ శ్రీధర్, డీఆర్డీపి ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాస్, ట్రెజరీ ఆఫీసర్ శ్రీనివాస్, కుమారస్వామి, ధనరాజ్, కుసుమ సూర్య కిరణ్, కే . లోకేశ్వర్, డీ. చిరంజీవి, శరత్, సతీష్ , విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి సహకారంతో వ్యాసరచన పోటీలు నిర్వహించి, అందులో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక ప్యాకేజీ టూర్ ను నిర్వహించారు. విద్యార్థుల కోసం వెయ్యి స్తంభాల ఆలయం, ఖిలా వరంగల్ ప్రాంతాలను చూపించి, గైడ్ సహకారంతో ఆయా ప్రాంత చరిత్రను వివరించారు.

## కుల వ్యవస్థ నిర్మూలన కోసం సంఘటితంగా పోరాడుదాం

సెప్టెంబర్ 27, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్

:దేశ ప్రజల ఐక్యతకు ప్రధాన అడ్డంకిగా మారిన కుల వ్యవస్థ నిర్మూలన కోసం ప్రజలంతా సంఘటితంగా పోరాడాలని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు నయింనగర్ లో సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కుల వ్యవస్థకు వ్యతిరేకంగా, కుల నిర్మూలనే ధ్యేయంగా మహాత్మా జ్యోతిబాపూలే స్థాపించిన" సత్యశోధక్ సమాజ్" 152వ ఆవిర్భావ వారోత్సవాలు పురస్కరించుకొని( సెప్టెంబర్ 24 నుండి 30 వరకు నిర్వహించే) కుల నిర్మూలన ఆచరణాత్మక కార్యక్రమంలో భాగంగా "రౌండ్ టేబుల్ సమావేశం" డివిజన్ కార్యదర్శి బొట్ల రాకేష్ అధ్యక్షతన జరిగింది, రాజకీయ అధికారం కోసం పాలకవర్గ పార్టీలు కుల వ్యవస్థను పెంచి పోషిస్తూ, ప్రజల్లో కుల వైశామ్యాలు రెచ్చగొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత బిజెపి ఆర్ఎస్ఎస్ బ్రాహ్మణీయ మనువాద ఆధిపత్య విధానాలు అనుసరిస్తున్నదని, దీనివలన దేశంలో దళిత, గిరిజన, బడుగు, ముస్లిం మైనారిటీ అణగారిన వర్గాలపై కుల,మత వివక్ష, అణిచివేత, దాడులు, దౌర్జన్యాలు,. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దేశంలో కుల వ్యవస్థ నిర్మూలన కోసం కులాంతర వివాహాలను ప్రోత్సహించాలని, భావి భారత పౌరులు చదివే పాఠ్యపుస్తకాల్లో కుల నిర్మూలనా భావజాలాన్ని ప్రవేశపెట్టాలని, కుల దురహంకారంతో దాడులకు, హత్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షి ంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ ముల్క రవి, అఖిలభారత ఐక్య రైతు సంఘం వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్ర సూరి, కేయూ రీసెర్చ్ స్కాలర్ మాదాసి రమేష్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహ రావు, న్యూడెమోక్రసీ పార్టీ అనుబంధ పి.డి.ఎస్.యు. హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు అర్జున్, డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా అధ్యక్షులు శివకుమార్, పి.డి.ఎస్.యు. గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు వంశీ పాల్గొన్నారు.




## లలితాత్రిపురసుందరిదేవిగా దుర్గామాత

గూడూరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు అమ్మవారు లలితాత్రిపురసుందరీదేవిగా భక్తుల దర్శనమిచ్చి పూజలందుకున్నారు. ఈమేరకు ఉత్సవాల నిర్వాహకులు అమ్మవారి విగ్రహాన్ని ఆకుపచ్చ వస్త్రాలతో లలితాత్రిపురసుందరిగా అలంకరించి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. స్థానిక శివాలయంలో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేయగా సాయిబాబాగుడిలో, నర్సంపేట రోడ్డులోని మండపం వద్ద, మండలంలోని అయోధ్యాపురం, పొనుగోడు, నాయకపల్లి, తీగలవేణి గ్రామాలలో ఉత్సవాల నిర్వహణ కేంద్రాల వద్ద అమ్మవారి విగ్రహాలను లలితాత్రిపురసుందరిదేవిగా అలంకరించి పూజలు నిర్వహించారు.

## బిజెపిలో చేరిన యువకులు

గూడూరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)



మండలంలోని అయోధ్యాపురం గ్రామానికి చెందిన గంధసిరి దిలీప్, కోల ముక్తేశ్వర్‌తో పాటు మరికొంతమంది యువకులు శనివారం బిజెపిలో చేరినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాసమల్ల వెంకటేశ్వర్లు ప్రకటించారు. పార్టీలో చేరిన యువకులకు కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగిందని, కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చెల్పూరి వెంకన్న, మెరెడ్డి సురేందర్, గుగులోతు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## డ్రా ద్వారా మహిళా రిజర్వేషన్

కొత్తగూడ సెప్టెంబర్ 27(ప్రభాతవార్త)

పంచాయతీలలోని వార్డులలో మహిళా అభ్యర్థులకు రిజర్వ్ చేసే వార్డులను డ్రా ద్వారా ఎంపిక చేశారు. రిజర్వేషన్ల చట్టం ప్రకారం మహిళలకు 50 శాతం సీట్ల కేటాయింపు ఉండాల్సిన క్రమంలో ఈ చర్యలు చేపట్టారు. కొత్తగూడ మండలంలో 24 గ్రామ పంచాయతీలలో కొత్తగూడ 12 వార్డులు, పోగుళ్లపల్లి 10 వార్డులు, ఓటాయి 10 వార్డులు, కోనాపురం 10 వార్డులు, జనవానిగూడెం 10, వేలుబెల్లి 10, ముష్మి 8, సాదిరెడ్డిపల్లి 8, రామన్నగూడెం 8, బత్తులపల్లి 8, చెరువు ముందు తండా 8, దుర్గారం 8, ఎంచగూడెం 8, గోపాలపురం 8, గోవిందాపురం 8, గుండం 8, గుంజేడు 8, ఎద్దులపల్లి 8, కొత్తపల్లి 8, తాటూవారి వేంపల్లి 6, అరేన్యా తండా 8, పెగడపల్లి 8, మొండ్రాయి గూడెం 6, కార్లాయి 6, మొత్తం 202 వార్డుల సభ్యులకు గాను మహిళా రిజర్వేషన్లపై మండల పరిషత్ కార్యాలయంలో ఇంచార్జి ఎంపీడీవో రామకృష్ణ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకుల ముందు డ్రా తీశారు. మొత్తం జనాభా 28969 ఉండగా ఓటర్లు 24068 వున్నారని తెలిపారు.

## కుల నిర్మూలనకు కృషి చేయాలి

గూడూరు, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)

జ్యోతిరావు పూలే స్పూర్తితో కుల నిర్మూలనకు కృషి చేయాలని పి వై ఎల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జోగ రణధీర్ కోరారు. మండలంలోని అపరాజపల్లి గ్రామంలో శనివారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. దేశంలో నేటికీ కుల భావనలు కొనసాగుతున్నాయని, కుల అణచివేతతో పాటు దోపిడీ, పీడనను వివక్షను నేటి పాలకులు కొనసాగిస్తున్నారని, కుల మతాలను ప్రోత్సహించి అధికారాన్ని కాపాడుకుంటున్నారని, నిజమైన ప్రజా సమస్యలను పరిష్కరించలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మన్నెం నారాయణ, బానోత్ బిక్కు, సోమ్లా, జనార్ధన్, పడిగ శ్రీను పాల్గొన్నారు.

# ఆశావహులకు నిరాశ... రిజర్వేషన్లు..!

- అయోమయంలో ఆశావహులు..!!
- జడ్పీ నుంచి సర్పంచ్ వరకు అదేతీరు
- పూర్తి స్పష్టత లేక నేతల్లో తర్జనభర్జన
- కొత్త రిజర్వేషన్లతో..

**కొత్తగా ఆశావహులు**

**బచ్చన్నపేట, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేయాలనుకున్న ఆశావహుల ఆశలపై నీళ్లు చొప్పినట్లయ్యింది. శనివారం వెలువడిన గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ రిజర్వేషన్లు నాయకుల దృష్టంతా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై కేంద్రీకృతం అవుతుంది. స్థానిక సంస్థల రిజర్వేషన్లు మరడంతో ఆశావహుల్లో సమీకరణాలు మారాయి. పంచాయతీ ఎన్నికల కన్నా ముందే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల రిజర్వేషన్ల విషయంలో తర్జనభర్జన పడుతున్నారు. తాము పోటీ చేయదల్చుకున్న స్థానంలో రిజర్వేషన్ రాకపోవడంతో స్పష్టత లేక సంధిగ్ధ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. గ్రామ పంచాయతీ, మండలపరిషత్, జిల్లా పరిషత్‌లకు గత ప్రభుత్వం రెండు విడతలుగా వర్తించేలా 2018లో పంచాయతీ రాజ్ చట్టాన్ని తీసుకొచ్చింది. డిసెంబర్‌లో నిర్వహించిన శాసనసభ సమావేశాల్లో పంచాయతీరాజ్ చట్టసవరణ బిల్లు 2024 ఆమోదం పొందడంతో ఒకే దఫా మాత్రమే రిజర్వేషన్లు అమలు కానున్నాయి. ఫలితంగా ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లు మారాయి. దీంతో ఎన్నికల్లో పోటీ చేయాలని ఉత్సాహపడిన నేతల్లో కొత్త రిజర్వేషన్లతో ఆనాసక్తికి గురయ్యారు. రొటేషన్ పద్ధతిలో రిజర్వేషన్లు మారనుండంతో తమ ఆలోచన సరళిని మార్చుకుంటున్నారు. రిజర్వేషన్ల కేటాయింపుల్లో తొలుత ఎస్టీలకు రిజర్వు స్థానాలు కేటాయించారు. ఎస్టీ తరువాత స్థానంలో ఎస్సీ అనంతరం బీసీకి రిజర్వేషన్లు కేటాయించారు. జడ్పీటీసీ, ఎంపీటీసీతో సర్పంచుల రిజర్వేషన్లలో మార్పులు ఉన్నాయి. గత పదిన్లుగా ఆయా గ్రామపంచాయతీలో



గతంలో రిజర్వేషన్లు రానున్న రిజర్వేషన్లు అంచనా ఉంచుకొని ఎన్నోసహాయ కార్యక్రమాలు నిర్వహించిన నాయకులకు తామ అనుకున్న రిజర్వేషన్ రాకపోవడంతో చాలా నిరాశకు గురయ్యారు. ఏకంగా 10సంవత్సరాల కాలంపాటు రిజర్వేషన్ల కోసం ఎదురుచూస్తూ చాలా మంది అభ్యర్థులు ఈసారైనా తమకు సరైన రిజర్వేషన్ వస్తే పోటీ చేసి తమ సత్తా చూపిద్దామనుకున్న తరుణంలో తాము ఊహించని స్థాయిలో రిజర్వేషన్లు వెలువడటంతో అసహనానికి లోనైనట్లు వినికిడి. పది సంవత్సరాల నుండి ప్రజలలో తిరుగుతూ ప్రజలతో మమేకమై చేదోడు వాదోడుగా ఉంటూ సహాయక సహకారాలు అందిస్తూ ఏదో ఒక రిజర్వేషన్ వస్తే ఇందులో పోటీ చేద్దాం అన్న తరుణంలో కనీసం తమకు తగ్గ రిజర్వేషన్ రాకపోవడంతో నిరాశ, నిస్పృహలకు లోనయ్యారు. కొత్తగా వెలువడిన రిజర్వేషన్లతో కొత్త ఆశావాహులు గ్రామాలలో సందడి చేస్తున్నారు.

# స్వరాష్ట్ర సాధన ఉద్యమానికి చిరునామా బాపూజీ

**ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్**

**సెప్టెంబర్ 27, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్**

బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని శనివారం రోజున నాయకులు మాజీ కార్పొరేటర్ కుసుమ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ... భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో, తెలంగాణ రాష్ట్ర సాధన తొలి, మలిదశ ఉద్యమాల కేంద్రం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అన్నారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వొదులుకున్న నిజమైన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారుతెలంగాణ కోసం కేసీఆర్ గారు నాటి టీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాల నిర్వహనకు జలదృశ్యంలోని ఆయన ఇంటిని కేటాయించిన



నిబద్ధత కలిగిన నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని గుర్తు చేశారు. కేసీఆర్, జయశంకర్ గారులతో పాటు తెలంగాణ సమాజం కోసం జీవించిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. తెలంగాణ కోసం, బహుజన వర్గాల హక్కులు, రాజ్యాధికారం కోసం పోరాడిన యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని తెలిపారు. తెలంగాణ కోసమే జీవించిన కొండా లక్ష్మణ్ బాపూజీ గారి పేరిట తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి గౌరవార్థం హార్టీకల్చర్ యూనివర్సిటీకి ఆయన పేరును పెట్టారని గుర్తు చేశారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రజాప్రతినిధిగా ఎందరో నాయకులు స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు చందర్, రాజు, మనోజ్, సదాంత్, కోటేశ్వర్ రావు, విక్రమ్, మాజీ కార్పొరేటర్ మేకల బాబు, సీనియర్ నాయకులు నయీమోద్దీన్, సల్వాజీ రవీందర్ రావు, కమురున్నిసా బేగం, దూలం వెంకన్న, బుద్దె వెంకన్న, శ్రీధర్, సర్దార్, జే కే, చాగంటి రమేష్, రఘు, మహేందర్, పావని, జ్యోతి, మోనిక, దివ్య, సారిక, విద్యార్థి నాయకులు బైరపాక ప్రశాంత్, గంద్రకోట రాకేష్ యాదవ్, శ్రీకాంత్ చారి, వీర స్వామి, ఆర్ కే నరేంద్ర, రాజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**జనగామ టౌన్ సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

శనివారం కలెక్టర్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలో వివిధ శాఖల మహిళా అధికారులు సిబ్బందితో కలిసి





కలెక్టర్ పింకేష్ కుమార్ బతుకమ్మ ఆడారు. రంగు రంగుల పూలతో అందంగా అలంకరించిన బతుకమ్మలను ఒక చోటకు చేర్చి, కూర్చి గౌరీ మాతను స్తుతిస్తూ మహిళలు లయబద్ధంగా చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ మహిళలు ఆలపించిన గేయాల బతుకమ్మ ప్రాశస్త్యాన్ని చాటి చెప్పాయి. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఏ. అదనపు పీడీలు చంద్రశేఖర్, నూరుద్దీన్, జిల్లా చేనేత జౌళిశాఖ అధికారిణి చౌడేశ్వరి, మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ, తమ భక్తి ప్రపత్తులను చాటుకున్నారు.

**– జనగామ తహసిల్దార్ కార్యాలయంలో..:**

జనగామ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా నాయబ్ తహసిల్దార్ శేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల గిర్దావర్‌లు, అన్వేష్, వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్‌లు, జీపీఓలు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కొండాలక్ష్మణ్ బాపూజీ ఆశయాలు భావితరాలకు అందించాలి

**-జిల్లా కలెక్టర్ పింకేష్‌కుమార్**

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

తెలంగాణ ఉద్యమం కొరకు మంత్రి పదవిని సైతం వదిలేసి తొలి పోరాటయోధుడిగా గుర్తింపు పొందిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను అదనపు కలెక్టర్ రెవెన్యూ బెన్‌షాలోమ్‌తో కలిసి ఘనంగా నిర్వహించారు. జయంతి ఉత్సవం పురస్కరించుకొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి కలెక్టర్ పింకేష్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో పాల్గొనటమే కాకుండా నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న మహనీయులని కీర్తించారు. కులవృత్తులను ప్రోత్సహించారని, వారి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు. తెలంగాణ గ్రాండ్‌ఫాదర్ గా పిలవబడే కొండా లక్ష్మణ్ లక్షణాలను నేటి యువతరం పుణికి పుచ్చుకోవాలని, వారిఆశయ సాధనలో నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలిసంఘం జిల్లా అధ్యక్షులు వేముల బాలరాజు, పో.ప. జిల్లా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు ఏలే జనార్ధన్, కార్యదర్శి బత్తిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మదాసు ఎల్లయ్య, డాక్టర్ కల్నల్ మాచర్ల బిక్షపతి, ఇతర కులసంఘం నాయకులు జిల్లా అధికారులు వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు

**-అన్ని శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**

**-పాల్గొన్న కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

**మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం జిల్లా కలెక్టరేట్‌లో ఆయా శాఖల ఆధ్వర్యంలో ముందస్తుగా సద్దుల బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని రెవెన్యూ, డిఆర్‌డిఏ మెప్మా, విద్యాశాఖ, వైద్యశాఖ, ఉపాధిశాఖ, ఎస్సి డెవలప్‌మెంట్, ఉద్యానవన శాఖ, ఇరిగేషన్ శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజించే ఏకైక పండగ బతుకమ్మ అని ఇది తెలంగాణ రాష్ట్ర మహిళలకు అత్యంత ప్రత్యేకమైన పండుగ. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ పండుగతో ప్రారంభమై రోజుకొక్క విధంగా బతుకమ్మ సంబరాలను జరుపుకొని చివరి రోజు తొమ్మిదవ రోజున సద్దుల బతుకమ్మను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని ఆయా శాఖల ఆధ్వర్యంలో పేర్చిన బతుకమ్మలను అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్సల్‌టొప్పొ, అనిల్‌కుమార్ లతో కలిసి కలిసి తిలకించారు. మహి ళా ఉద్యో గులు తీరొక్కపూ లతో బతుకమ్మలను పేర్చి కలెక్టరేట్ ప్రాంగాణంలో చేర్చి చుట్టూ చేరి బతుకమ్మ పాటలతో ఆడిపాడారు. కోలాటాలు, నృత్యాలతో మహిళలు ఆకట్టుకున్నారు. బతుకమ్మ సంబరాలతో జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనం పూలవనాన్ని తలపించింది.

